ప్రజాశక్తి
శనివారం 14 డిసెంబర్ 2024 8 పేజీలు

గుంటూరు పల్నాడు

నేడు, రేపు సిపిఎం గుంటూరు జిల్లా మహాసభ

మహాసభ జరిగే గుంటూరు బ్రాడీపేటలోని సిపిఎం జిల్లా కార్యాలయం వద్ద ఏర్పాట్లు

జిల్లా సమగ్రాభివృద్ధితో పాటు పలు అంశాలపై తీర్మానాలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

సిపిఎం గుంటూరు జిల్లా మహాసభ శని, ఆదివారాల్లో గుంటూరులో జరగనుంది స్థానిక బ్రాడీపేట సిపిఎం జిల్లా కార్యాలయంలో శనివారం ఉదయం 10 గంటలకు జెండావిష్కరణతో మహాసభ లాంఛనంగా ప్రారంభం అవుతుంది. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, డి.రమాదేవి, ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు ప్రారంభోపన్యాసం చేస్తారు. 2021లో తెనాలిలో జరిగిన జిల్లా సిపిఎం మహాసభల తరువాత గత మూడేళ్ల కాలంలో పార్టీ జిల్లా నాయకత్వం ఆధ్వర్యంలో అనేక పోరాటాలపై సమీక్షించి రాబోయే మూడేళ్లలో చేపట్టాల్సిన పోరాటాలు, సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై మహాసభలో తీర్మానాలు ఆమోదించనున్నారు.

గత మూడేళ్లలో గుంటూరు ఛానల్ ఆధునీకీకరణ, పొడిగింపు, విస్తరణపై పలు ఆందోళనలు నిర్వహించారు. పెద్దవడ్లపూడి ఎత్తిపోతల హైలెవెల్ ఛానల్ ఎత్తిపోతల పనులు చేపట్టాలని, నల్లమడ డ్రెయిన్ల ఆధునీకరించి ముంపు సమస్యలు పరిష్కరించాలని వివిధ రూపాల్లో ఆందోళనలు సిపిఎం చేపట్టింది. జిల్లా మొత్తం మీద దాదాపు లక్ష కుటుంబాలు వివిధ ప్రాంతాల్లో ప్రభుత్వ భూముల్లో ఇళ్లు నిర్మించుకుని నివశిస్తున్నారు. వీరికి పట్టాలు ఇచ్చి రెగ్యులరైజ్ చేయాలని పోరాడింది. అత్యధికంగా గుంటూరులో 20 వేలు, మంగళగిరిలో 22 వేలు మంది ప్రభుత్వ భూముల్లో ఇళ్లు నిర్మించుకుని నివశిస్తున్నారు. ప్రధానంగా రైల్వే, అటవీ, నీటిపారుదల శాఖ కాల్వ కట్టలు, దేవాదాయశాఖ, పోరంబోకు భూముల్లో నివశిస్తున్న వీరికి పట్టాలిచ్చి ఇళ్లను క్రమబద్ధీకరించాలనే డిమాండ్ పై ప్రభుత్వాలు వెంటనే స్పందించాల్సి ఉంది. రాజధాని ప్రాంతంలో గత ప్రభుత్వం పేదలకు వచ్చిన ఇళ్ల పట్టాలను రద్దు చేసినందున ఈ లబ్ధిదారులకు ఎవరి సొంత గ్రామాలు, పట్టణాల్లో స్థలాలు ఇవ్వాలని సిపిఎం డిమాండ్ చేస్తోంది.

కల్తీ విత్తనాల సమస్యపై మేడికొండూరు, ఫిరంగిపురం, తాడికొండ తదితర ప్రాంతాల్లో ఆందోళనలు నిర్వహించి నష్టపోయిన రైతులకు పరిహారం ఇప్పించింది. నూతన వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీ సరిహద్దులో సుదీర్ఘపోరాటం చేసిన రైతులకు సంఘీభావంగా జిల్లా వ్యాప్తంగా సిపిఎం పలు ఆందోళనలు నిర్వహించింది. ట్రాక్టరు ర్యాలీలు, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి గుంటూరు, విజయవాడ వరకు ర్యాలీలు చేసింది. అంగన్‌వాడీ కార్యకర్తల 42 రోజుల సమ్మెకు సంపూర్ణ మద్దతుతోపాటు క్షేత్రస్థాయిలో వారికి అండగా నిలిచింది. సిపిఎస్ రద్దు కోసం ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు నిర్వహించిన చలో విజయవాడ ర్యాలీకి మద్దతుగా జిల్లాలో ప్రదర్శనలు చేసింది. విద్యుత్ ఛార్జీల పెంపునకు నిరసనగా పలు మార్లు ఆందోళనలు నిర్వహించింది. ఇంటింటికి సిపిఎం కార్యక్రమం పేరుతో జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఉద్యమాలు నిర్వహించారు. 67 గ్రామాలు, 67 మునిసిపల్ వార్డుల్లో సర్వే నిర్వహించారు. 28 వేల మందిని కలిసి స్థానిక సమస్యలపై చర్చించారు. మంగళగిరి నియోజకవర్గంలో పాదయాత్ర ద్వారా స్థానికంగా ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లింది. రాజ్యాంగాన్ని

2లో

విద్యుత్ ఛార్జీలు తగ్గించే వరకూ ఉద్యమం

భారాలపై బిల్లుల దహనం ద్వారా ఆగ్రహం వ్యక్తం చేసిన మహిళలు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని, లేకుంటే మరో విద్యుత్ ఉద్యమం చేపడతామని ప్రభుత్వాన్ని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ హెచ్చరించారు. శుక్రవారం స్థానిక కొత్తపేటలోని మహాలక్ష్మి చెట్టు వద్ద విద్యుత్ వినియోగదారులతో ఆయన సమావేశ నిర్వహించారు. సమావేశానికి హాజరైన మహిళలు గతంలో వందల్లో వచ్చిన విద్యుత్ బిల్లులు ప్రస్తుతం వేలల్లో వస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెరిగిన విద్యుత్ చార్జీల పై నిరసనగా స్వచ్ఛందంగా వారు తమ విద్యుత్ బిల్లులను దహనం చేశారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ గతంలో వైసిపి ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచినప్పుడల్లా ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యతిరేకించారని, స్మార్ట్ మీటర్లు పెడితే పగలగొట్టాలని నారా లోకేష్ పిలుపునిచ్చారని గుర్తు చేశారు. ప్రస్తుతం వారు అధికారంలోకి వచ్చిన ఆరు నెలలలోనే రూ.18 వేల కోట్ల విద్యుత్ భారం ప్రజలపై వేశారని విమర్శించారు. పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించే వరకు సిపిఎం ఉద్యమిస్తుందని, ప్రజలంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి డి.విమల, నాయకులు డి.వెంకటేశ్వర్లు, డి.పుల్లారావు, షేక్ సైదులు, సుధారాణి, జె.రాజ్‌కుమార్, పి.శివపార్వతి, ఎస్.సునీత, సిహెచ్ పావని, కె.కోటేశ్వరి పాల్గొన్నారు.

పల్నాడు జిల్లా ప్రభుత్వాస్పత్రిలో రూ.36 కోట్లతో క్రిటికల్ కేర్ వైద్యసేవలు

- బ్లడ్‌బ్యాంక్‌ను ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్
- ప్రభుత్వ హాస్పిటల్‌లో త్వరలో ఖాళీల భర్తీకి హామీ

8లో

నేడు నీటి సంఘాల ఎన్నికలు

- 17న డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు కసరత్తు
- చేతులెత్తే పద్ధతికే ఎక్కువ స్థానాల్లో ప్రాధాన్యం?
- వైసిపి బహిష్కరణతో టిడిపి, జనసేన మధ్య పంపకాలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

ఉమ్మడి గుంటూరు జిల్లాలో సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు రంగం సిద్ధమైంది. శనివారం జిల్లా వ్యాప్తంగా సాగునీటి సంఘాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటి వరకు పలు దఫాలుగా వాయిదా పడుతూ వస్తున్న ఈ ఎన్నికల నిర్వహణకు అధికారులు కసరత్తు పూర్తిచేశారు. కృష్ణా పశ్చిమ డెల్టా పరిధిలో 144 సాగునీటి వినియోగదారుల సంఘాలకు ఎన్నికలు జరగనున్నాయి. వీటిల్లో గుంటూరు జిల్లాలో 50, బాపట్ల జిల్లాలో 92, ప్రకాశం జిల్లాలో రెండు ఉన్నాయి. డిస్ట్రిబ్యూటరీ కమిటీలలో మొత్తం 22 ఉండగా గుంటూరు జిల్లాలో ఆరు, బాపట్ల జిల్లాలో 14 ఉన్నాయి. గుంటూరు ఛానల్ పరిధిలో 14 సాగు నీటి సంఘాలు ఉన్నాయి. రెండు డిస్ట్రిబ్యూటరీ కమిటీలు ఉన్నాయి.

ఈ ఎన్నికలను జిల్లా కలెక్టర్ నాగలక్ష్మీ పర్యవేక్షించనున్నారు. నీటి పారుదల శాఖ ఈఈ కె.రమేష్, ఇన్‌ఛార్జి ఎస్ఈ పులిపాటి వెంకటరత్నం గుంటూరు, బాపట్ల జిల్లాకు ఎన్నికల అధికారులుగా ఉన్నారు. ప్రకాశం జిల్లాకు జలవనరుల శాఖ అధికారి శంకరరావు ఎన్నికల అధికారిగా వ్యవహరిస్తారు. ఉదయం 10 గంటల నుంచి ప్రాదేశిక సభ్యుల ఎన్నిక, మధ్యాహ్నం 3 గంటల నుంచి ఆయా సంఘాలకు అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులకు ఎన్నికలు జరుగుతాయి. ఈనెల 17న నీటి సంఘాల అధ్యక్షులు

2లో

నరసరావుపేటలో

పెట్టుబడి సాయం, మద్దతు ధరలేవీ?

కలెక్టరేట్ల వద్ద వైసిపి ధర్నాలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి, పల్నాడు జిల్లా

రైతులను ఆదుకోవడంతో టిడిపి కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని వైసిపి నేతలు విమర్శించారు. ఈ మేరకు గుంటూరు, పల్నాడు కలెక్టరేట్ల వద్ద ఆ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నాలు చేపట్టారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణం గుంటూరు రోడ్‌లోని వైసిపి కార్యాలయం వద్ద నుండి లింగంగుంట్లలోని వైసిపి జిల్లా కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అక్కడి నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీగా వెళ్లి జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు. గుంటూరులో డిఆర్‌ఒకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వైసిపి గుంటూరు, పల్నాడు జిల్లాల అధ్యక్షులు అంబటి రాంబాబు, పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, మాజీ మంత్రి విడదల రజిని, ఎమ్మెల్సీలు మాజీ ఎమ్మెల్యేలు మాట్లాడారు. పంటలకు మద్దతు ధరలు లభించడం లేదని, టిడిపి అధికారంలోకి రాగానే మిర్చి ధరలు తగ్గాయని విమర్శించారు. ధాన్యాన్ని తక్కువ ధరకు అమ్మడం వల్ల రైతులు ఎకరాకు రూ.10 వేలకు పైగా నష్టపోతున్నారని చెప్పారు. పత్తి,

2లో

రామకృష్ణకు లేఖ ఇస్తున్న కెఎస్ లక్ష్మణరావు

పిడిఎఫ్‌కు మద్దతు ఇవ్వండి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణను కోరిన ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి-గుంటూరు

శాసన మండలికి ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానికి మార్చిలో జరిగే ఎన్నికల్లో గ్రాడ్యుయేట్స్, నిరుద్యోగులు కోసం కృషి చేసిన పిడిఎఫ్ అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావు తనకు మద్దతు తెలియజేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, రాష్ట్ర నాయకులు అక్కినేని వనజనను కలిసి అభ్యర్థించారు. గత 14 ఏళ్లుగా ఎమ్మెల్సీగా రాజ్యాంగ విలువలకు కట్టుబడి నిజాయితీగా పనిచేస్తున్నానని, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, నిరుద్యోగులు, కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు, కౌలురైతులు, అంగన్‌వాడీలు, మహిళలు, సామాజిక వర్గాల సమస్యలు మొదలైన వాటిపై శాసన మండలి లోపలా, వెలుపలా పనిచేస్తున్నానని, జరుగుతున్న ఉద్యమాలకు అండగా ఉంటున్నానని చెప్పారు.

నేడు, రేపు సిపిఎం గుంటూరు జిల్లా మహాసభ

(మొదటి పేజీ తరువాయి)

బలహీనపర్చే కుట్రలకు వ్యతిరేకంగా ఇండియా బ్లాక్ ఆధ్వర్యంలో పలు నిరసన కార్యక్రమాలను నిర్వహించింది.

అభివృద్ధిలో తొలగని వెనుకబాటు

జిల్లాల పునర్విభజన తరువాత పట్టణ ప్రాంతం పెరిగింది. గుంటూరు కార్పొరేషన్‌తో పాటు తాడేపల్లి, మంగళగిరి కార్పొరేషన్‌తో పాటు తెనాలి, పొన్నూరు పట్టణాలతో పట్టణ ప్రాంతం పెరిగినా సమస్యలు యథాతథంగా కొనసాగుతున్నాయి. రాజధాని జిల్లాగా ఉన్నా ఇంకా ఆశించిన అభివృద్ధి లేదు. జిల్లా కేంద్రం గుంటూరునూ అనేక సమస్యలు వెంటాడుతున్నాయి. గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో ఇప్పటికీ తాగునీరు, ట్రాఫిక్, రహదారుల అభివృద్ధి సమస్యలు కీలకంగా ఉన్నాయి. నగరపాలక సంస్థల్లో 10 గ్రామాలు విలీనమైనా మౌలిక సదుపాయాలు మెరుగుపడలేదు. జిల్లాలో కీలకమైన గుంటూరు ఛానల్ విస్తరణ, పొడిగింపు, ఆధునీకీకరణ పనులు అంశం మూడు దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉంది. 50 గ్రామాలకు తాగు, 50 వేల ఎకరాలకు సాగు నీటి వసతి కల్పించే ఈ పనులు ఇప్పటికీ ప్రారంభం కాలేదు. 2015లో టిడిపి ప్రభుత్వం రూ.380 కోట్ల అంచనాలతో పనులను చేపట్టేందుకు పరిపాలన ఆమోదం తెలిపినా నిధులు విడుదల కాలేదు. తరువాత వైసిపి ప్రభుత్వమూ కాలయాపన చేసింది. మంగళగిరి, దుగ్గిరాల మండలాలకు ఉపయోగపడే పెదవడ్లపూడి హైలెవల్ ఛానల్‌పై ఎత్తిపోతల పథకం నిర్మాణం పూర్తయినా రూ.5 కోట్లతో విద్యుత్ మోటార్లు ఏర్పాటు చేయకపోవడం వల్ల ఈ పథకం ఉపయోగంలోకి రాలేదు. చిలకలూరిపేట–చీరాల మధ్య నల్లమడ డ్రెయిను ముంపు సమస్య వల్ల ప్రత్తిపాడు, బాపట్ల, పొన్నూరు నియోజకవర్గం రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

మద్దతు ధరల కోసం రైతుల పాట్లు

పంటలకు మద్దతు ధరలు లభించడం లేదు. మిర్చి సాగుకోసం ఎకరాకు రూ.లక్ష నుంచి రూ.లక్షన్నర వరకు పెట్టుబడి పెడుతున్నా క్వింటాళ్ సగటు ధర రూ.12 వేలు మించడం లేదు. దిగుబడి పైతం 10–15 క్వింటాళ్లకు మించి రావడం లేదు. తెగుళ్ల సమస్యతో పలుమార్లు పైరు పీకేసుకున్న సందర్భాలున్నాయి. వరికి కనీస మద్దతు ధర ఎండమావిగా మారింది. ఈ ఏడాది కనీస మద్దతు ధర 75 కిలోల బస్తాకు రూ.1740 రావాల్సి ఉండగా రూ.1400 మించి కొనడం లేదు. తేమశాతం సాకుతో బస్తాకు రూ.300కు తక్కువకు కొనుగోలు చేస్తున్నారు. 30 నుంచి 35 బస్తాలు దిగుబడి వస్తే తక్కువ ధరకు విక్రయించడం వల్ల రైతుకు ఎకరాకు రూ.10 వేలు నష్టం వస్తోంది. మిల్లర్ల, అధికారుల మాయాజాలంలో రైతులు సమిధలుగా మిగులుతున్నారు. పత్తి రైతుల పరిస్థితి దయనీయంగా మారుతోంది. కనీస మద్దతు రూ.7521 ప్రకటించగా రైతుల వద్ద వ్యాపారులు రూ.6 వేలకు మించి కొనసడం లేదు. మిల్లుల్లో ఏర్పాటు చేసిన సిసిఐ కేంద్రాలకు వెళ్లినా తేమశాతం సాకుగా చూపి క్వింటాళ్‌కు ఐదారు కిలోలు దిగ్గోత కోస్తున్నారు.

వెంటాడుతున్న తాగునీటి సమస్య

జిల్లాలో సమీపంలోనే కృష్ణా నది ఉన్నా రాజధాని గ్రామాలతో పాటు గుంటూరు రూరల్, తాడికొండ, పెదకాకాని, తుళ్లూరు తదితర మండలాల్లోని దాదాపు 50 గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. తాడికొండలో ఒక్కో సందర్భంలో 20 రోజులకు కూడా తాగునీరు సరఫరా కావడం లేదు. రాజధాని గ్రామాల్లో కూడా శాశ్వతంగా తాగునీటి సమస్యకు పరిష్కారం కనుగొనడం లేదు. నీటి ఎద్దడి తీవ్రంగా ఉంటోంది. రక్షితనీటి పథకాల నిర్వహణ సక్రమంగా లేదు. జలజీవన్ మిషన్ వంటి పథకాలను కూడా గత ప్రభుత్వం వినియోగించుకోకపోవడం వల్ల చాలా గ్రామాల్లో ఇప్పటికీ తాగునీటి సమస్య వెంటాడుతోంది. రాజధాని గ్రామాల్లో మౌలిక వసతులపై దృష్టి సారించడం లేదు. డెల్టా ప్రాంతంలో అధిక వర్షాలు వస్తే ముంపు, వర్షాభావం వస్తే పంటలు ఎండిపోతున్నాయి. కాల్వల మరమ్మతులు నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది.

సిపిఎం సేవా కార్యక్రమాలు

గత మూడేళ్లలో సిపిఎం ఆధ్వర్యంలో జిల్లాలో పలు సేవా కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గుంటూరులోని గుర్రంజాషువా విజ్ఞాన కేంద్రం, తాడేపల్లిలోని మాలకొండారెడ్డి విజ్ఞాన కేంద్రం, సుందరయ్య సేవాసమితి, పెదనందిపాడు తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రం, మంగళగిరిలోని సింహాద్రి శివారెడ్డి కేంద్రం ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వరదలు వచ్చినప్పుడు నిర్వాసితులకు ఆశ్రయం కల్పించి ఆహార పానియాలు అందించారు. కుట్టుశిక్షణ కేంద్రాలు ఏర్పాటు మహిళలకు టైలరింగ్ నేర్పించడం, బాలోత్సవాలు నిర్వహించి విద్యార్థులలో అభ్యుదయ భావాలు పెంపొందించడం తదితర కార్యక్రమాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

నేడు నీటి సంఘాల ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి)

డిస్ట్రిబ్యూటరీ కమిటీలను ఎన్నుకుంటారు. ప్రాజెక్టు కమిటీల ఎన్నికల తేదీ ఇంకా ఖరారు కాలేదు. కృష్ణా పశ్చిమ డెల్టా పరిధిలో 3.5 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. నాగార్జున సాగర్ ఆయకట్టు పరిధిలో మొత్తం 274 సాగు నీటి సంఘాలు, 32 డిస్ట్రిబ్యూటరీ కమిటీలున్నాయి. ఒక్కో నీటి సంఘం పరిధిలో 12 టెరిటోరియల్ కానిస్టిట్యూషన్స్ ఉన్నాయి. ఒక్కో టిసి పరిధిలో 2500 నుంచి 3000 మంది వరకు ఓటర్లు ఉన్నారు. మొత్తం 2628 టిసిలు ఉన్నాయి.

ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలో 8 లక్షల మంది ఓటర్లు ఉండగా ఎంత మంది ఎన్నికలలో పాల్గొంటారన్నది ప్రశ్నార్ధకంగా మారింది. ఎక్కువగా ఏకగ్రీవ ఎన్నికలకే మొగ్గుచూపే అవకాశం ఉంది. జనసేన, టిడిపి కొన్ని సంఘాలను పంచుకునే పరిస్థితి కనిపిస్తోంది. 18 ఏళ్ల దాటిన రైతులంతా ఓటర్లుగా ఉంటారు. అయితే నీటి తీరువా, ఇతర బకాయిలు ఏవీ లేని వారే ఎన్నికల్లో పోటీకి అర్హులుగా ప్రకటించారు. ప్రభుత్వం పారితోషకాలు తీసుకునేవారు పోటీకి అర్హులు కాదని నిర్ణయించారు. ఎన్నికలు చేతులెత్తే విధానంలో జరుగుతాయి. వివాదం ఏర్పడి అభ్యంతరాలు వ్యక్తమైతే రహస్య పద్ధతిలో ఓటింగ్ నిర్వహిస్తారు. ఈ మేరకు హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. పట్టాదారు పాసు పుస్తకం ఉన్న రైతులతో పాటు సిసిఆర్‌సి పొందిన కౌలు రైతులు కూడా ఓటర్లుగా నమోదు చేశారు. జిల్లాలో రైతులు, కౌలు రైతుల జాబితాలను అధికారులు ఇప్పటికే ప్రకటించారు. పట్టాదారు పాసుపుస్తకం ఉన్న ప్రతిఒక్క రైతుకు ఓటు ఉంటుందని అధికారులు చెబుతున్నా స్థానికంగా అధికార పార్టీ పట్టు నిలుపుకునేందుకు ప్రయత్నిస్తోంది. ఎన్నికలకు ముందు రోజే కడప జిల్లాలో ఘర్షణలు జరగడంతో వైసిపి ఈ ఎన్నికలను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించింది. దీంతో కూటమి పార్టీలు ఊపిరి పీల్చుకున్నాయి.

పెట్టుబడి సాయం, మద్దతు ధరలేవీ?

(మొదటి పేజీ తరువాయి)

మిర్చి పరిస్థితితకూడా ఇంతేనన్నారు. రైతులకు పెట్టుబడి సాయం కింద అన్నదాత సుఖీభవ పేరుతో రూ.20 వేలు ఇస్తామని తొలి సంతకం చేసినా ఇంకా ఇవ్వలేదన్నారు. వైసిపి ప్రభుత్వం అమలు చేసిన ఉచిత పంటల బీమాను రద్దు చేశారని అన్నారు. సూపర్–6 పథకాలను అమలు చేయాలని, పంటలకు మద్దతు ధరలతోపాటు తడిసిన, రంగుమారిన ధాన్యాన్ని కొనాలని, ఉచిత పంటల బీమా పునరుద్ధరించాలని కోరారు. వైన్స్, మైన్స్, రేషన్ బియ్యంలో వాటాల కోసం ఒకవైపు టిడిపి నాయకులు, కార్యకర్తలు కొట్లాడుకుంటుంటే వారి పంచాయితీలు తీర్చడానికే సిఎం, డిప్యూటీ సిఎంకు సరిపోతుందని ఎద్దేవ చేశారు. సచివాలయ వ్యవస్థను, రైతుభరోసా కేంద్రాలను నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. వైసిపి ప్రభుత్వం ఉన్నప్పుడు వలసలు వెళ్లిన రైతు రైతులు కూడా తమ గ్రామాలకు వచ్చి పంటలు పండించుకునే పరిస్థితిని కల్పించిందని, రైతు భరోసా కేంద్రాల ద్వారా సకాలంలో విత్తనాలు, పంటలకు మద్దతు ధర అందించిందని చెప్పారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి, ప్రజాసంక్షేమం పూర్తిగా వదిలేసి, సోషల్ మీడియాలో ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టి చిత్రహింసలకు గురి చేసే పని పెట్టుకుందని మండిపడ్డారు. టిడిపి నాయకులే దళారుల అవతారమెత్తి ధాన్యాన్ని తక్కువ ధరకు కొంటున్నారని ఆరోపించారు. ధర్నాల్లో ఎమ్మెల్సీలు చంద్రగిరి ఏసురత్నం, లేళ్ల అప్పిరెడ్డి, మురుగుడు హనుమంతరావు, మేయర్ కావటి మనోహర్ నాయుడు, డిప్యూటీ మేయర్ డైమండ్ బాబు, మాజీ ఎంపి మోదుగుల వేణుగోపాలరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, అన్నాబత్తుని శివకుమార్, కాసు మహేష్ రెడ్డి, బొల్లా బ్రహ్మనాయుడు, నంబూరి శంకర్రావు, నియోజకవర్గాల సమన్వయకర్తలు అంబటి మురళీ, నూరిఫాతిమా, బాలసాని కిరణ్, దొంతిరెడ్డి వేమారెడ్డి పాల్గొన్నారు.

గుంటూరులో...

కెవైఎ చారిటబుల్ ట్రస్ట్ చీరలు పంపిణీ

ప్రజాశక్తి – చేబ్రోలు

మండలంలోని చెరువులోపాలెంలో 100 మందికి కెవైఎ చారిటబుల్ ట్రస్ట్ శుక్రవారం చీరలను పంపిణీ చేసింది. తమ తల్లిదండ్రులు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించగా తాను కొనసాగిస్తున్నానని, వారి జయంతి, వర్ధంతి కార్యాక్రమాల్లోనే కాకుండా క్రిస్మస్ నెలలోనూ పంపిణీ చేస్తున్నామని ట్రస్ట్ చైర్మన్ రాజేంద్రప్రసాద్ తెలిపారు. అనంతరం రిటైర్డ్ ఎలక్ట్రికల్ ఏఈ, టిడిపి సీనియర్ నాయకులు కూచిపూడి రవిశేఖర్ మాట్లాడారు. జెఎన్‌టియుకె ప్రొఫెసర్ డాక్టర్ కారుమూరి రాజశేఖర్, శేకూరు పంచాయతీ కార్యదర్శి బి.ప్రశాంతి, తెలుగు బాప్టిస్ట్ చర్చి పాస్టర్ చుండూరు శామ్‌సన్, కారుమూరి యశోద ఆనందరావు, కారుమూరి లోకయ్య, బాణాల విజయకుమార్ పాల్గొన్నారు.

ఉత్తీర్ణత శాతం పెంచే బాధ్యత కేర్ టేకర్లదే

ప్రజాశక్తి– మాచర్ల

ప్రభుత్వ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచాల్సిన బాధ్యత కేర్ టేకర్స్‌దేనని పల్నాడు జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషనల్ అధికారి నీలావతి అన్నారు. శుక్రవారం స్థానిక ఎస్‌కెబిఆర్ జూనియర్ కళాశాలను ఆమె సందర్శించారు. కళాశాలకు రాని విద్యార్థుల విషయంలో వారి తల్లిదండ్రులను సంప్రదించి కాలేజీకి తెచ్చే బాధ్యత కూడా కేర్ టేకర్‌దేనని అన్నారు. సంకల్ప్–2025లో భాగంగాఉత్తీర్ణత శాతం పెంచడానికి విద్యార్థులను ఎ, బి సి విభాగాలు చేసి అధ్యాపకులను ప్రత్యేకంగా కేటాయిస్తామని, ప్రతిరోజు సాయంత్రం 4 గంటల నుంచి ఐదు గంటల వరకు స్టడీ అవర్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ సమయంలో దాతల ద్వారా స్నాక్స్ పంపిణీ చేస్తున్నామన్నారు. విద్యార్థులకు హాస్టల్ వసతి కోసం ఎంపీ శ్రీకృష్ణదేవరాయలను కలిసి విన్నవిస్తామన్నారు. ప్రస్తుతం హాస్టల్ దూరంగా ఉండటంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. పల్నాడు జిల్లాలో 9 జూనియర్ కళాశాలలో సంకల్ప 2025 కొనసాగుతున్నట్లు వివరించారు. నీలావతికి ప్రిన్సిపల్ బాలయ్య, కళాశాల అధ్యాపకులు నాగార్జునరెడ్డి, దుర్గాదేవి, మల్లికార్జునరావు పలు అంశాలను వివరించారు.

బాలలు హక్కుల సంరక్షణకు కృషి

ప్రజాశక్తి–పల్నాడు జిల్లా

నరసరావుపేట పట్టణం ఎన్జీవో కాలనీలోని శిశు గృహ, సఖి వన్‌స్టాప్ సెంటర్‌లను రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బత్తుల పద్మావతి శుక్రవారం తనిఖీ చేశారు. జిల్లాలో మహిళలు, పిల్లల రక్షణ, సంరక్షణ కోసం అధికారులు, ఎన్జీఓలు సమన్వయంతో పనిచేస్తున్నారని చెప్పారు. బాలల రక్షణ, సంరక్షణకు సంబంధించిన చట్టాలు అమలులోనూ అధికారులంతా క్షేత్ర స్థాయిలో అంకితభావంతో కృషి చేయాలన్నారు. చైల్డ్ హెల్ప్ లైన్ నెం.1098,112 ,181, 100 పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

జిగురు అట్టలతో మిర్చిలో అధిక దిగుబడి

ప్రజాశక్తి – ప్రత్తిపాడు

గ్రామీణ అవగాహన, కృషి, అనుభవంలో భాగంగా వట్టిచెరుకూరు మండలంలో రైతులకు వ్యవసాయ విద్యార్థినులు శుక్రవారం అవగాహన కల్పించారు. జిగురు అట్టలను మిర్చి పొలంలో పెడితే రసం పీల్చే పురుగు, తెల్లదోమ ఉధృతి తగ్గుతుందన్నారు. ఎకరానికి 20 అట్టలు పెట్టుకోవాలన్నారు. తామర పురుగుల నివారణకు నీలం రంగు జిగురు అట్టలను వాడడం వలన మొవ్వుకుళ్ళు తెగులు తగ్గించవచ్చని తెలిపారు. వీటి ద్వారా రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి భూసారాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు.

ఎయిమ్స్‌లో రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లపై సమీక్ష

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి లోని అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ ప్రథమ స్నాతకోత్సవ కార్యక్రమానికి డిసెంబర్ 17 వ తేదీన భారత దేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్మ పాల్గొంటున్న నేపథ్యంలో చేపట్టవలసిన ఏర్పాట్లపై ఎయిమ్స్ ఆడిటోరియంలో శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ, ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ మాదభనందకర్, జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహాతో కలసి ఎయిమ్స్ అధికారులు, జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ మాట్లాడుతూ భారత దేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్మ పాల్గొంటున్న ఎయిమ్స్ మొదటి స్నాతకోత్సవ కార్యక్రమం ప్రణాళికాబద్ధంగా ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాల్సి వుందన్నారు. కార్యక్రమం జరిగే ప్రధాన ఆడిటోరియంను పరిశీలించి అందులో పాల్గొంటున్న ఆహుతుల వివరాలను ఎయిమ్స్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రపతి మినిట్ టు మినిట్ కార్యక్రమాల పై ఎయిమ్స్ అధికారులు, జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించి సూచనలు అందించారు. అవసరమైన ప్రాంతాలలో బ్యారికేడింగ్ చేయాలన్నారు. నిరంతరం విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అయ్యేలా చూడాలని, జనరేటర్ ను కూడా ఏర్పాటు చేసుకోవాలని విద్యుత్ అధికారులకు సూచించారు. రాష్ట్రపతి విజయవాడ నుండి ఎయిమ్స్‌కు రోడ్డు మార్గాన వస్తున్నందున రహదారుల బ్యూటిఫికేషన్, శానిటేషన్ హోర్డింగ్స్ ను ఏర్పాటు చేయాలని ఎంటిఎంసి కమిషనర్ ఆలీమ్ భాషను ఆదేశించారు. ఫైర్ సేఫ్టీ వెహికల్ ను ఏర్పాటు చేయాలని అగ్నిమాపక సిబ్బందికి సూచించారు. బిఎస్ఎన్ఎల్, డిఐఓ లు, హాట్ లైన్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమ నిర్వహణకు ఏర్పాటు చేసే వివిధ కమిటీల ఏర్పాట్ల పై సమీక్షించి సూచనలు జారీ చేశారు. కార్యక్రమంలో అకాడమీ డీన్ శ్రీమంతకుమార్ దాస్, డీసీహెచ్ ఎస్ మయానా మజీదాబి ,ఆర్ అండ్ బి ఇ.ఇ విశ్వనాథ్ రెడ్డి , జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ఎస్‌కే.ఖాజావలి, రెవెన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాస్ రావు, డిఎంహెచ్ఓ డా కె.విజయ లక్ష్మీ, డిఎస్ఓ పి.కోమలి పద్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ బిల్లుల దహనం

ప్రజాశక్తి-తాడేపల్లి

తాము అధికారంలోకి వస్తే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పెంచిన విధంగా కరెంటు చార్జీలు పెంచమని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీని మరిచిపోయి ట్రూ ఆఫ్ చార్జీలు పేరుతో రాష్ట్ర ప్రజలపై 18 వేల కోట్ల రూపాయలు భారం మోపిన టిడిపి ప్రభుత్వ విధానాన్ని నిరసిస్తూ తాడేపల్లి సుందరయ్య నగర్ లోని లీలా సుందరయ్య కళావేదిక వద్ద సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం కరెంట్ బిల్లులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శులకు సభ్యులు కొట్టే కరుణాకర్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై దొంగ చాటుగా కరెంటు భారాలు మోపిందనివిమర్శించారు. పెంచిన చార్జీలను ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. 2000 సంవత్సరంలో బషీరాబాద్ విద్యుత్ ఉద్యమం చంద్రబాబు హయాంలోని జరిగిన సంఘటన గుర్తు చేశారు. చార్జీలు తగ్గించకపోతే ప్రజలు మరో పోరాటానికి సిద్ధం కావాలని కోరా రు. ఈ కార్యక్రమంలో నాయకులు సిహెచ్ భుజంగరావు, కే ప్రభాకర్ రావు, బి రామారావు, ఎస్ కె బాషా, కే కొండబాబు, ఎం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వంద పడకల ఆసుపత్రి నిర్మాణం ప్రారంభించాలి

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో వంద పడకల ఆసుపత్రిని నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలని శుక్రవారం సాయంత్రం మంగళగిరి పట్టణంలోని ఎస్ ఎల్ ఎం చైతన్య హై స్కూల్లో జరిగిన ప్రజా ఆరోగ్య వేదిక కమిటీ, వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి సాధన కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశం ఏకగ్రీవంగా వంద పడకల ఆసుపత్రి నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలని నిర్ణయించినట్లుగా ప్రజా ఆరోగ్య వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు డాక్టర్ కెవిఎస్ సాయి ప్రసాద్ తెలిపారు. అదేవిధంగా వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి నిధులు కేటాయించిన రాష్ట్ర మంత్రి, మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్ కు సమావేశం అభినందనలు తెలియజేసినట్లుగా తెలిపారు. వైద్యానికి 70శాతం ఆదాయంలో ఖర్చు చేయాల్సిన పరిస్థితి దాపురించిందని అన్నారు. అలాంటి పరిస్థితులు మంగళగిరిలో ప్రభుత్వం ఆధ్వర్యంలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం జరిగితే ఈ ప్రాంత ప్రజలందరికీ ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. సమావేశంలో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి సాధన కమిటీ కన్వీనర్ మాజేటి వంశీకృష్ణ, ప్రజా ఆరోగ్య వేదిక నాయకులు ఎం నాగేశ్వరావు, వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి సాధన కమిటీ కో కన్వీనర్ నన్నపనేని నాగేశ్వరరావు, టిడిపి పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు, సాధన కమిటీ నాయకురాలు దామర్ల నాగమణి, తదితరులు పాల్గొన్నారు

విలేకరులపై దాడులకు నిరసన

ప్రజాశక్తి-తాడేపల్లి

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల కాలంలో జరుగుతున్న వరుస దాడులు పట్ల తాడేపల్లి ప్రెస్‌క్లబ్ ఆందోళన వ్యక్తం చేసింది. శుక్రవారం తాడేపల్లి ప్రెస్ క్లబ్ ముందు రిపోర్టర్‌లు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తాడేపల్లి తాసిల్దార్ సీతారామయ్య వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు జొన్న వెంకటేష్, టీ నాగిరెడ్డి మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గంలోని వేముల మండలం ఓ మీడియా ప్రతినిధి పై దాడి చేసి గాయపరచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. అలాగే హైదరాబాదులో సినీ నటుడు మోహన్ బాబు సహనం కోల్పోయి టీవీ9 విలేకరిపై విచక్షణ రహితంగా దాడి చేయటాన్ని తప్పుపట్టారు. ప్రజాస్వామ్య వ్యవస్థలు దాడులు మంచి పద్ధతి కాదని హితవు పలికారు. దాడులకు పాల్పడిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-ఈపూరు : రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలో వనికుంట గ్రామ సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది. వినుకొండ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు పిడుగురాళ్ల నుండి వినుకొండ వైపు వెళ్తుండగా వనికుంట గ్రామ సమీపంలో మూలమలుపు వద్ద వనికుంట నుండి ఈపూరు కు ద్విచక్ర వాహనంపై వెళుతున్న సట్టి వైష్ణవ కుమార్‌ను ఢీకొనడంతో కుడికాలు మోకాలు కింద భాగం నుజ్జు నుజ్జయింది. క్షతగాత్రుడిని 108 ద్వారా వినుకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించి అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం నరసరావుపేట తరలించినట్లు బంధువులు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎం ఉమామహేశ్వరరావు తెలిపారు.

800 గ్రాముల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి - దుగ్గిరాల : మండల కేంద్రం దుగ్గిరాల లోని పాత లాకుల వద్ద శుక్రవారం 800 గ్రాముల గంజాయిని దుగ్గిరాల పోలీసులు స్వాధీనం చేసుకుని ముగ్గురిని అదుపులో తీసుకున్నారు. దుగ్గిరాల గ్రామానికి చెందిన రావుల హర్షవర్ధన్ కనపర్తి కిరణ్ బాబు, చిలువూరు గ్రామానికి చెందిన బండ్లమూడి విజయ్ అనే యువకుల వద్ద ఈ గంజాయి స్వాధీనం చేసుకున్నారు. వీరిని శనివారం ఉదయం తెనాలి కోర్టుకు హాజరు పరచనున్నట్లు ఎస్సై ఎస్ వెంకట రవి తెలిపారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లోని రాగితీగలు చోరీ

ప్రజాశక్తి - రెంటచింతల : మండల కేంద్రమైన రెంటచింతలలోనే 167 జాతీయ రహదారికి సమీ పంలోనే ముత్తయ్య పొలములో ట్రాన్స్ ఫార్మర్ లోని రాగి తీగలను అపహరించారు. అలాగే డైద రోడ్డు లోనే వెంకట్ రెడ్డి పొలంలోని ట్రాన్స్ ఫార్మర్ నుంచి కూడా తీగలను చోరీ చేశారు. వీటి విలువ రూ.25 వేల దాకా ఉంటుంది. ఏపీ ట్రాన్స్కో ఏఈ మస్తాన్ వలి మాట్లాడుతూ నూతన ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటుకు సంబంధించి ఉన్నతాధికారులకు నివేదిక ఇస్తామని తెలిపారు.

చికిత్స పొందుతున్న గుర్తుతెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి- మాచర్ల : సుమారు 45 సంవత్సరాలు వయస్సు కలిగిన ఒక గుర్తు తెలియని వ్యక్తి నరసరావుపేట ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు మాచర్ల అర్బన్ సీఐ ప్రభాకర్ తెలిపారు. ఈ నెల 10వ తేదీన స్థానిక కూరగాయల మార్కెట్ సెంటర్ వద్ద అపస్మారక స్థితిలో ఒక గుర్తు తెలియని వ్యక్తి పడి ఉండగా అతనిని మాచర్ల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఆరోగ్యం విషమించటంతో ఆవ్యక్తిని నరసరావుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూమృతి చెందాడు. వైట్ టీ షర్టు కలిగి ఉన్నాడని, అతని వద్ద ఎలాంటి గుర్తింపు కార్డులు లేవు. వ్యక్తిని ఎవరైనా గుర్తించినట్లయితే మాచర్ల పట్టణ పోలీస్ స్టేషన్ 86399 01698, 9440796240 నెంబర్లకు సమాచారం అందించాలని, మృత దేహం నరసరావుపేట ప్రభుత్వ వైద్యశాలలో మార్చురీలో ఉన్నట్లు సిఐ పేర్కొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - పెదనందిపాడు: పెదనందిపాడు సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న పెదనందిపాడు, నాగులపాడు, అన్నపర్రు, కొప్పర్రు, పాలపర్రు మరియు అన్నవరం గ్రామాలకు రేపు శనివారం ఉదయం9 గంటల నుంచి మధ్యాహ్నము 2 గంటల వరకు విద్యుత్‌కు అంతరాయం ఉందని అసిస్టెంట్ ఇంజనీర్ బి వీరాంజనేయులు తెలిపారు. విద్యుత్ లైన్‌ల మరమ్మతులు మరియు ట్రీ కటింగ్ పనుల నిమిత్తం విద్యుత్ నిలిపి వేయబడునని తెలిపారు.

IN THE COURT OF THE III
ADDL.DIST.JUDGE :: GUNTUR
I.A.No.798/2023 in O.S No:459/2014

Between:
Udumula Sambi Reddy .
....Petitioner/Plaintiff
And
Udumula Rama Krishna Reddy (Died) and Others ......Respondents /Defendants

To.
R-14: Yarramreddy Sayasri,D/o. Srinivasa Reddy,R/o.Door No. 4-81, 1st Lane, Chandramouli Nagar, Guntur (City, Md& Dist.)

పై నెంబరు దావాలోని ఐ.ఎ. నెం:798/2023లో 14వ రెస్పాండెంటు అయిన మీకు పై కోర్టు వారి నుండి నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు నోటీసును ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:31-12-2024 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకోగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:31-12-2024

అవుతు రమాదేవి,
ఆరెగకూటి అశోక్‌రెడ్డి,
పిటీషనర్/వాది తరపు న్యాయవాదులు,
15/1 అరండల్ పేట,
గుంటూరు, సెల్:9848197118

IN THE COURT OF THE III
ADDL.DIST.JUDGE :: GUNTUR
I.A.No.825/2023 in O.S No:459/2014

Between:
Udumula Sambi Reddy
.....Petitioner/Plaintiff
And
Udumula Rama Krishna Reddy (Died)and Others ......Respondents /Defendants

To.
R-14: Yarramreddy Sayasri,D/o. Srinivasa Reddy,R/o.Door No. 4-81, 1st Lane, Chandramouli Nagar, Guntur (City, Md& Dist.)

పై నెంబరు దావాలోని ఐ.ఎ. నెం:825/2023లో 14వ రెస్పాండెంటు అయిన మీకు పై కోర్టు వారి నుండి నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు నోటీసును ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:31-12-2024 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకోగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:31-12-2024

అవుతు రమాదేవి,
ఆరెగకూటి అశోక్‌రెడ్డి,
పిటీషనర్/వాది తరపు న్యాయవాదులు,
15/1 అరండల్ పేట,
గుంటూరు, సెల్:9848197118

మహారాజశ్రీ
మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం:272/2020

డోగిపర్తి వెంకట సుబ్బారావు ... వాది
వర్సెస్
రామడుగు శ్రీనివాసరావు ...... ప్రతివాది

టు,
రామడుగు శ్రీనివాసరావు, తండ్రి: సుబ్బారావు
నివాసం: డోర్ నెం: 3-404 ఎ, మార్కాపురం, ప్రకాశం జిల్లా.
ప్రస్తుత నివాసం: వినుకొండ, డోర్ నెం: 23-251, పల్నాడు రోడ్డు, వినుకొండ పోస్టు మరియు మండలం, పల్నాడు జిల్లా, (పాత గుంటూరు జిల్లా).

పై నెంబరు దావాలో కోర్టు వారు పంపిన దావా సమన్లు మీరు తీసుకోనందున కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం దావా సమన్లు మీకు జారీ చేయుట కొరకు ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా వాయిదా 26-12-2024న ఉన్నది. మీరు ఆ రోజు ఉదయం 10:30 గంటలకు మీరు కానీ, మీ తరపు అడ్వకేట్ గారు గానీ హాజరై మీకు ఉన్న అభ్యంతరములను తెలియజేయగలరు. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// (కోర్టు వారి ఉత్తర్వులతో //

ఇట్లు
నామా సుబ్బారావు,
అడ్వకేట్, మార్కాపురం
సెల్: 9441067352.

మహారాజశ్రీ
మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం: 1/2020

డోగిపర్తి వెంకట సుబ్బారావు ...... వాది
వర్సెస్
రామడుగు శ్రీనివాసరావు .... ప్రతివాది

టు,
రామడుగు శ్రీనివాసరావు, తండ్రి: సుబ్బారావు
నివాసం: డోర్ నెం: 3-404 ఎ, మార్కాపురం, ప్రకాశం జిల్లా.
ప్రస్తుత నివాసం: డోర్ నెం: కొండలరావుపేట, పోలీస్ స్టేషన్ ఎదురు, శివాజీ బిల్డింగ్స్, నరసరావుపేట, డోర్ నెం: 23-251, పల్నాడు జిల్లా, (పాత గుంటూరు జిల్లా)

పై నెంబరు దావాలో కోర్టు వారు పంపిన దావా సమన్లు మీరు తీసుకోనందున కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం దావా సమన్లు మీకు జారీ చేయుట కొరకు ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. వాయిదా 19-12-2024. మీరు ఆ రోజు ఉదయం 10:30 గంటలకు మీరు గానీ, మీ తరపు అడ్వకేట్ గారు గానీ కోర్టు ఎదుట హాజరై మీకు ఉన్న అభ్యంతరములను తెలియజేయగలరు. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

// (కోర్టు వారి ఉత్తర్వులతో //

ఇట్లు
నామా సుబ్బారావు,
అడ్వకేట్, మార్కాపురం
సెల్: 9441067352.

IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (JUNIOR DIVISION), TENALI
E.P. NO. 95/2024 IN O.S. NO. 633/2022

Between:
కంకణాల శ్రీనివాస్ ... D.Hr.
మరియు
తాళ్ళూరి వరకుమారి మరియు ఇతరులు ...J.Dr.

R2 : తాళ్ళూరి చైతన్య, D/o జఖరయ్య (లేటు), వయస్సు 40 సంగలు
R3 : తాళ్ళూరి రవికిరణ్ S/o జఖరయ్య (లేటు), వయస్సు 36 సంగలు
R4 : తాళ్ళూరి రవితేజ S/o జఖరయ్య (లేటు), వయస్సు 34 సంగలు
R5 : తాళ్ళూరి నీలిమ D/o జఖరయ్య (లేటు), వయస్సు 38 సంగలు

అందరూ ఒకే అడ్రస్సులో ఉంటున్నారు. డోర్ నెం. 20-36-21/1, లైబ్రరీ రోడ్డు, చినరావూరు, తెనాలి, గుంటూరుజిల్లా.

పై నెంబరు ఇ.పి.లో పైన తెలిపిన జెడిఆర్ R2 to R5 అయిన మీకు పై కోర్టువారి ద్వారా పంపిన నోటీసులను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు సబ్‌స్టిట్యూట్ ఉత్తర్వులు ప్రకారం ది. 18-12-2024వ తేదీ ఉదయం 10-30 గం.లకు శ్రీకోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ హాజరై మీ యొక్క ఆక్షేపణలు ఏమైనా వున్నచో తెలుపగలరు. లేనియెడల మీ పరోక్ష మందు తీర్మానం చేయుదురు.

(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది : 18-12-2024

సోలా శంకర్,
డిహెచ్ఆర్ తరఫు న్యాయవాది,
తెనాలి.
సెల్ : 93468 30824

IN THE COURT OF THE III
ADDL.DIST.JUDGE :: GUNTUR
I.A.No.797/2023 in O.S No:459/2014

Between:
Udumula Sambi Reddy
..... Petitioner/Plaintiff
And
Udumula Rama Krishna Reddy (Died) and Others ......Respondents /Defendants

To.
R-14: Yarramreddy Sayasri,D/o. Srinivasa Reddy,R/o.Door No. 4-81, 1st Lane, Chandramouli Nagar, Guntur (City, Md& Dist.)

పై నెంబరు దావాలోని ఐ.ఎ. నెం:797/2023లో 14వ రెస్పాండెంటు అయిన మీకు పై కోర్టు వారి నుండి నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు నోటీసును ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:31-12-2024 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకోగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:31-12-2024

అవుతు రమాదేవి,
ఆరెగకూటి అశోక్‌రెడ్డి,
పిటీషనర్/వాది తరపు న్యాయవాదులు,
15/1 అరండల్ పేట,
గుంటూరు, సెల్:9848197118

మహారాజశ్రీ సత్తెనపల్లి ప్రిన్సిపల్ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్), సత్తెనపల్లి
ఐ.ఎ. 1421/2024 ఓ.యస్. 16/2017

బిట్వీన్ :
గుత్తికొండ మస్తాన్‌రెడ్డి ... పిటీషనర్ / వాది
మరియు
వివరం సుశీలమ్మ అండ్ వగైరాలు ... రెస్పాండెంట్స్

టు,
R5 : పల్లప్రోలు దేశిరెడ్డి, తండ్రి : శ్రీనివాసరెడ్డి, పరస గ్రామం, పెదకూరపాడు మండలం, పల్నాడుజిల్లా.

పై నెంబరు గల పిటీషన్‌లో శ్రీ కోర్టువారు మీ యొక్క హాజరు నిమిత్తం ది. 16-12-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా తేదీన పై తెలిపిన కోర్టులో ఉదయం 10-30 గం.లకు స్వయంగా గానీ, లేదా వకీలు ద్వారా గానీ హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొన వలయును. లేనిచో మీపై పరోక్షంగా తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
వాయిదాతేది : 16-12-2024

వి.శ్రీలత
పిటీషనర్/వాది తరపు న్యాయవాది,
గుంటూరు.

సాగునీటి సంఘాలకు నేడు ఎన్నికలు

ప్రజాశక్తి - అచ్చంపేట

మండలంలోని 7 గ్రామాల్లోని సాగునీటి సంఘం ఎన్నికలకు సర్వం సిద్ధం చేసినట్లు తహశీల్దార్ శ్రీనివాస్ యాదవ్ శుక్రవారం తెలిపారు. చిగురుపాడులో 206, చామరు-1లో 124, చామ్రరు-2లో 2000 వేల్పూరు-1లో 2100, వేల్పూరు-2లో 1500, వేల్పూరు-3లో 1500, పెదపాలెం-1లో 1500, పెదపాలెం-2లో 800, అంబటిపూడి-1లో 559, అంబడిపూడి-2లో 279, మిట్టపాలెంలో 130 మంది ఓటర్లు ఉన్నారని వివరించారు. ఆయా గ్రామాల్లోని పంచాయతీలు, ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్నికలు ఉంటాయని చెప్పారు.

ప్రజాశక్తి - రెంటచింతల

సాగునీటి సంఘాల ఎన్నిక నిర్వహణలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని అధికారులను ఇన్‌ఛార్జి తహశీల్దార్ నగేష్ కోరారు. ఈ మేరకు అధికారులతో శుక్రవారం సమావేశమయ్యారు. గతంలో మాదిరిగా కాకుండా ఈసారి ఎన్నికలను స్లిప్పుల రూపంలో నిర్వహించాలన్నారు. ఇందులో ఏకగ్రీవ సంఘాలను మినహాయించాలని చెప్పారు. కార్యక్రమంలో ఎంపిడిఒ సరోజినీదేవి, ఆర్ఐ పి.రామకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి పెదకూరపాడు

సాగునీటి సంఘాల ఎన్నికలు శనివారం జరుగుతాయని తహశీల్దార్ దానియేలు శుక్రవారం తెలిపారు. ఒక్కొక్క వాటర్ యూజర్ అసోసియేషన్‌కు 12 టీసీలు ఉన్నాయి. 12 టీసీలకు అధ్యక్షులు, ఉపాధ్యక్షులను ఎన్నుకుంటారు. అనంతరం వారందరూ కలిసి ఆ సంఘానికి అధ్యక్షులుగా ఎన్నికలు జరుగుతాయి. ఉదయం 8.30 గంటలకు ఎన్నికల ప్రక్రియ ప్రారంభం అవుతుంది. ఎన్నికలు జరిగే కేంద్రాలు... లింగంగుంట్లలోని ప్రాథమిక పాఠశాల, బలుసుపాడు ప్రాథమిక పాఠశాల, బలుసుపాడు గ్రామ సచివాలయం, లగడపాడు మండల పరిషత్ పాఠశాల, పెదకూరపాడు జెడ్‌పి పాఠశాల, ముస్సాపురం మండల పరిషత్ పాఠశాల, హుస్సేనగరం మండల పరిషత్ పాఠశాల, తాళ్లూరులోని జూనియర్ బేసిక్ పాఠశాల, కాశిపాడు మండల పరిషత్ పాఠశాలలో ఎన్నికలు ఉంటాయి. అవాంఛనీయ ఘటనలు వీల్లేకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్న తహశీల్దార్ చెప్పారు.

ప్రజాశక్తి - యడ్లపాడు

మండలంలోని జాలాది, వంకాయలపాడు, ఉన్నవ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. పెదనందిపాడు బ్రాంచ్ కాలువ ఎన్నికలు జాలాదిలో, కొండవీడు మేజర్ కాల్వ ఎన్నికలు వంకాయలపాడులో, వంకాయలపాడు మేజర్ కాలువ ఎన్నికలు ఉన్నవలో నిర్వహిస్తామని తెలిపారు.

స్విమ్మింగ్, ఫుట్‌బాల్ వర్సిటీ జట్లకు 'ధనలక్ష్మి' విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి-ఈపూరు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో జరిగిన స్విమ్మింగ్ పోటీల్లో ఎ.ముప్పాళ్లలోని ధనలక్ష్మి వ్యాయామ కళాశాలకు విద్యార్థి ఆర్.వెంకట్రామయ్య ప్రతిభ చూపి వర్సిటీ జట్టుకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ చుండు వెంకట్రావు శుక్రవారం తెలిపారు. ఈనెల 22 నుండి చెన్నయ్‌లోని ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీలో జరిగే అంతర్ విశ్వవిద్యాలయ స్విమ్మింగ్ పోటీల్లో వెంకట్రామయ్య పాల్గొననున్నట్లు చెప్పారు. ఇదిలా ఉండగా ఎఎన్‌యు ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో జరిగిన అంతర్ కళాశాలల ఫుట్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన షేక్ ఇర్ఫాన్ వర్సిటీ జట్టుకు ఎంపికయ్యారని, ఈనెల 21 నుండి కాలికట్ యూనివర్సిటీ కేరళలో జరిగే సౌత్ జోన్ అంతర్ విశ్వవిద్యాలయ పోటీలలో పాల్గొంటారని చెప్పారు. వీరిని కళాశాల కరస్పాండెంట్ అండ్ సెక్రటరీ ఎం.రామశేషగిరిరావు, అధ్యాపకులు ఆర్.బలరాం నాయక్, ఎం.దాసు, సిహెచ్ అరవింద్, కె.వంశీ అభినందించారు.

భారాల బిల్లులు దహనం

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పెంచిన విద్యుత్ ఛార్జీలను విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ఆందోళనలు చేపట్టారు. బిల్లు ప్రతులను దహనం చేసి నిరసన తెలిపారు. ఇందులో భాగంగా పిడుగురాళ్ల పట్టణం పిల్లట్ల రోడ్డులో నిర్వహించిన కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి టి.శ్రీనివాసరావు మాట్లాడుతూ సోలార్ విద్యుత్ స్కాంలో బాధ్యులైన అదానీని వెంటనే అరెస్టు చేయాలని, స్మార్ట్ మీటర్లు బిగించడాన్ని నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. షేక్ బాబు, జి.భిక్షాలు, జి.నాగేశ్వరరావు, కె.పుల్లయ్య, కనకారావు, మాబు, హసాన్‌వలి, ఎం.చిన్న, ధీరునాయక్, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-చిలకలూరిపేట

స్థానిక ఎన్‌ఆర్‌టి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద బిల్లులు దహనం చేశారు. సిపిఎం పట్టణ కన్వీనర్ పి.వెంకటేశ్వర్లు మాట్లాడారు. ప్రతాపరెడ్డి, లూథర్, బాబు, రాజశేఖర్, భారతి, శివపార్వతి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - అమరావతి

స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద బిల్లులను దహనం చేశారు. సిపిఎం అమరావతి కార్యదర్శి బి.సూరిబాబు మాట్లాడుతూ అదాని కంపెనీతో చేసుకున్న ఒప్పందంలో రూ.17 వేల కోట్ల అవినీతి జరిగిందని అమెరికాలో కేసు నమోదైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. స్మార్ట్ మీటర్ల వల్ల పేదలకు అంధకారంలోకి నెట్టే పరిస్థితి వస్తుందన్నారు. ఈ చర్యలను తిప్పికొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డి.ప్రసాద్, టి.సూరిబాబు, ఎస్.కె నాగుల్‌మీరా, మొహుద్దీన్‌వలి, ఎం.సుబ్రహ్మణ్యం, లక్ష్మణ్, మధు పాల్గొన్నారు.



విఆర్‌ఎల సమస్యలు, ఖాళీల భర్తీపై జెసికి వినతి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

తాము దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏపి గ్రామ రెవిన్యూ సహాయకుల సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో విఆర్‌ఎలు నరసరావుపేట కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే ధనంజయ్‌కు శుక్రవారం విన్నవించారు. ఈ సందర్భంగా సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు షేక్ బందగీ సాహెబ్ మాట్లాడుతూ నరసరావుపేట డివిజన్ పరిధిలో 23 అటెండర్ పోస్టులు,11 నైట్ వాచ్మెన్ పోస్టులు, గురజాల డివిజన్ పరిధిలో 21 అటెండర్ పోస్టులు, 7 నైట్ వాచ్మెన్ పోస్టులు ఖాళీలు ఉన్నాయని వివరించారు. వీటిని ఏళ్ల తరబడిభర్తీ చేయకపోవడం వల్ల గ్రామ రెవెన్యూ సహాయకులే ఆ పని భారం మోయాల్సి వస్తోందన్నారు. ఖాళీలు భర్తీ చేయాలని ఆర్‌డిఒలకు ఇప్పటికే విన్నవించామని చెప్పారు. ఇందుకు జెసి సానుకూలంగా స్పందించారు. అధికారులు ఉత్తర్వులిస్తామని హామీనిచ్చారు. అనంతరం జిల్లా రెవిన్యూ అధికారి మురళిని నాయకులు కలిసి సమస్యలు చెప్పారు. కార్యక్రమంలో నాయకులు రోశయ్య, సాంబయ్య, రఫీ, కాసులు, శ్రీకాంత్, రవి, మునాఫ్, విఆర్‌ఎలు పాల్గొన్నారు.

మాచర్ల రూరల్ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన డీఎస్పీ

ప్రజాశక్తి - విజయపురిసౌత్

మాచర్ల రూరల్ పోలీస్‌స్టేషన్‌ను గురజాల డీఎస్పీ జగదీష్ శుక్రవారం పరిశీలించారు. పెండింగ్ కేసుల వివరాలపై ఎస్సై నారాయణస్వామి, సిఐ నజీర్‌బాషతో మాట్లాడారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.



పైపైకి గుడ్డు ధర

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కోడిగుడ్ల ధర రోజురోజుకూ పైపైకి పోతుంది. గతేడాది ఇదే సమయానికి ఒక గుడ్డు ధర రూ.5.50 ఉండగా ప్రస్తుతం హోల్‌సేల్‌గా అయితే రూ.7, రిటైల్‌గా అయితే రూ.8 వరకు ఉంది. గత వేసవిలో ఎండ వేడిమి తాళలేక లక్షకు పైగా కోళ్లు మృతి చెందడం, ఉన్న కోళ్లలో ఉత్పత్తి తగ్గిపోవడంతో పౌల్ట్రీ పరిశ్రమకు రూ.కోట్లలో నష్టం వాటిల్లింది. కోళ్లకు మేతగా వినియోగిస్తున్న మొక్కజొన్న ధర పెరిగి టన్ను రూ.22-24 వేలు, నూకలు రూ.18-22 వేల వరకు పెరిగినట్లు పౌల్ట్రీ నిర్వాహకులు చెబుతున్నారు. మేత ధర టన్ను రూ.30 వేల వరకు పెరగడంతో వారు ఆందోళనకు గురవుతున్నారు. పెరిగిన నిర్వహణ వ్యయంతో ప్రస్తుతం గుడ్డు ఉత్పత్తి వ్యయం రూ.5కు చేరుతుందని, అందుకే ఒక గుడ్డు ధర రూ.7 అమ్ముతున్నా తమకు లాభాలు అంతంత మాత్రమేనని చెబుతున్నారు. అయితే వినియోగదారులు మాత్రం ఈ ధరలను భరించలేకపోతున్నారు.

విద్యుత్ రంగ పరిరక్షణ కోసం 22న సదస్సు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

జాతీయ ప్రైవేటీకరణ వ్యతిరేక దినోత్సవంలో భాగంగా నేషనల్ కో-ఆర్డినేషన్ కమిటీ ఆఫ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ ఇంజినీర్స్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఆర్‌టిసి బస్టాండ్ వద్ద గల ఎడిఇ కార్యాలయం వద్ద శుక్రవారం నిరసన చేపట్టారు. సిఐటియు మండల కన్వీనర్ పి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యత్నిస్తున్నాయని, దీనికి వ్యతిరేకంగా ఉత్తరప్రదేశ్, చండిఘర్ రాష్ట్రాల్లో కార్మికులు పోరాడుతున్నారని చెప్పారు. వారికి అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జె.రాజశేఖర్ మాట్లాడుతూ నాలుగేళ్లుగా చండీగఢ్ రాష్ట్రంలో విద్యుత్ సంస్థను ప్రైవేటీకరించడం కోసం అనేకసార్లు ప్రయత్నాలు చేశారని, అక్కడి కార్మికవర్గం ఐక్యంగా తిప్పికొట్టిందని తెలిపారు. అయితే ఉద్యోగులను క్రమంగా తగ్గిస్తూ ఇప్పుడు అదునుచూసి విద్యుత్ రంగాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగించపూనుకున్నారని వివరించారు. కాంట్రాక్టు వర్కర్లు, రెగ్యులర్ కార్మికులు ఐక్యంగా నిలబడి పోరాడుతున్నారని తెలిపారు. రాత్రివేళల్లో చలిని సైతం లెక్కచేయకుండా కుటుంబ సభ్యులతో ఉద్యమిస్తున్నారని అన్నారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని వారణాసి ప్రాంతంలో డిస్కంలను కూడా ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చే యత్నాలు చేస్తున్నారని విమర్శించారు. ఈ నేపథ్యంలో విద్యుత్ రంగంలోని కార్మికులు, ఉద్యోగులు అందరూ ఎన్‌సిసిఇఇఇ పిలుపు మేరకు ఈనెల 22న కడపలో జరిగే ప్రైవేటీకరణ వ్యతిరేక సదస్సులో పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. విద్యుత్ సంస్థల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందర్నీ రెగ్యులర్ చేయాలని, 2022 పిఆర్సీని ఇవ్వాలని, 2019 నుండి పనిచేస్తు న్న కార్మికులకు పాత ఆపరేటర్స్‌తో సమానంగా కొత్త ఆపరేటర్స్ కూడా వేతనాలు చెల్లించాలని, ఫీల్డ్ అసిస్టెంట్స్ అందరికీ స్కిల్డ్ వేతనం ఇవ్వాలని, పెయిడ్ హాలిడేస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చిలకలూరిపేట సబ్ డివిజన్ ఎడిఇ అశోక్‌కుమార్, డి2 ఏఈ, ఉద్యోగులు కార్మికులు పాల్గొన్నారు.

సామాజిక పింఛను పునరుద్ధరించాలని ధర్నా

తుళ్లూరులో సిఆర్‌డిఎ అధికారులకు కార్మికుల వినతి

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని సిఆర్‌డిఎ పరిధిలో పనిచేస్తున్న కార్మికులకు, స్కీం వర్కర్లకు నిలిపివేసిన సామాజిక పెన్షన్ వెంటనే పునరుద్ధరించాలని సిఐటియు రాజధాని డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎం రవి, ఎం భాగ్యరాజు డిమాండ్ చేశారు. శుక్రవారం నిలిపివేసిన అమరావతి సామాజిక పింఛను పునరుద్ధరించాలని కోరుతూ పారిశుధ్య కార్మికులు, స్కీం వర్కర్లు స్థానిక సిఆర్‌డిఎ ప్రాంతీయ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. రాజధానిలోని 29 గ్రామాల నుండి పారిశుధ్య కార్మికులు, అంగన్వాడీ, ఆశా వర్కర్లు, అసెంబ్లీ, సచివాలయం, హైకోర్టు హౌస్‌కీపింగ్ కార్మికులు ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎం రవి, భాగ్యరాజు మాట్లాడారు. గత వైసిపి ప్రభుత్వం రాజధాని లోని కార్మికులు, స్కీం వర్కర్లపై కక్ష గట్టి సామాజిక పెన్షన్ ను నిలిపివేయడంతో ఇప్పటివరకు ఒక్కొక్క కార్మికుడు సుమారుగా రూ 1,50,000లు నష్టపోయారని అన్నారు. అంతకుముందు అధికారంలోఉన్న టిడిపి ప్రభుత్వం రాజధాని లోని సీఆర్డీఏ పరిధిలో పనిచేస్తున్న కార్మికులందరికీ, స్కీం వర్కర్లకి సామాజిక పెన్షన్లు మంజూరు చేసి ఇవ్వగా, వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టగానే కార్మికులకు , స్కీం వర్కర్లకు ఇచ్చే సామాజిక పెన్షన్ నిలిపివేసి వారి పొట్టలు కొట్టిందని విమర్శించారు. సిఐటియు యూనియన్‌గా పలుమార్లు అధికారుల కు, ప్రజా ప్రతినిధులకు, మంత్రులకు అర్జీలు అందజేసి నిలిపివేసిన పెన్షన్ పునరుద్ధరిం చాలని విజ్ఞప్తి చేసినప్పటికీ, ఇచ్చిన అర్జీలు అన్ని బుట్ట దాఖలు చేయడం తప్ప, పెన్షన్ పునరుద్ధరిం చేందుకు గత ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపట్టలేదని అన్నారు. దీనితో కార్మికులు వేతనాలు సరిపోక, పెన్షన్ రాక తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో మంత్రి లోకేష్ కు, తాడికొండ శాసనసభ్యులు శ్రావణ్ కుమార్ కు పెన్షన్ పునర్ధరించమని కోరుతూ అర్జీలు అందజేశామని వారు కార్మికుల పెన్షన్ పునరుద్ధరించేందుకు సానుకూలంగా స్పందించారని అన్నారు. ప్రజా ప్రతినిధుల స్పందన మేరకు అధికారులు వెంటనే కదిలి రాజధాని లోని సిఆర్‌డిఏ పరిధిలో పనిచేస్తున్న కార్మికుల పెన్షన్ పునరుద్ధరించేందుకు తక్షణం చర్యలు చేపట్టాలని కోరుతూ ధర్నా నిర్వహించామన్నారు. కూటమి ప్రభుత్వం, అధికారులు ఇప్పటివరకు కార్మికులకు జరిగిన నష్టాన్ని నివారించే విధంగా వెంటనే వారికి రాజధాని సామాజిక పెన్షన్ పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. ధర్నా అనంతరం సిఆర్‌డిఏ అధికారులకు సిఐటియు యూనియన్ నేతలు, కార్మికులు సామూహిక, వ్యక్తిగత అర్జీలను అందజేశారు. కార్యక్రమంలో రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం నాయకులు సిహెచ్ సుశీల, ఎల్ సుఖవేణి, కుశలరావు, రత్నకుమారి, ఆదిలక్ష్మి, అంకాల రాజు రజిని, నారాయణ, లక్ష్మణరావు, శేషయ్య, జోజి,అరుణ్ కుమార్, సామ్రాజ్యం, వీర్లంకమ్మ, మార్తమ్మ,బోయమ్మ, వెంకటేశ్వరరావు, గురవమ్మ,ముత్యాలు, దుర్గ,హేమ, అంగన్వాడి నాయకులు రుక్మిణి, తులసి,సుజాత, ఆశా వర్కర్ల నాయకురాలు రెబక, హైకోర్టు నాయకులు శ్రీలత, ఏసుదయమ్మ, పాల్గొన్నారు.

తుళ్లూరు సిఆర్‌డిఎ కార్యాలయం వద్ద రాజధాని డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కార్మికుల ధర్నా

సిఆర్‌డిఎ అధికారుల కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు, కార్మికులు

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

ఆలస్యంగా వెలుగులోకి - విచారణ చేసి దోషుల్ని శిక్షించాలని ఐద్వా డిమాండ్

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఎంటిఎంసీ పరిధిలోని కొలనుకొండ గ్రామం , జాతీయ రహదారి పక్కన ఉన్న సింధూరం అపార్ట్‌మెంట్ ఫ్లాట్ నెంబర్ 305లో మౌనిక (30) అనే వివాహిత ఈనెల 10వ తేదీన అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. మృతురాలి మౌనిక భర్త రాజా రవీందర్ వృత్తిరీత్యా పోలీస్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నారు. మౌనిక రాజా రవీందర్ దంపతులకు ఆరు సంవత్సరాల పాప ఉంది. భార్య చనిపోయిన విషయాన్ని కనీసం పై అధికారులకు కూడా తెలియనీయకుండా, గుట్టు చప్పుడు కాకుండా దహన సంస్కారాలు జరిపించాడు. ఆలస్యంగ వెలుగుచూసిన సంఘటనపై శుక్రవారం ఐద్వా తాడేపల్లి పట్టణ, రూరల్ కమిటీల అధ్యక్ష, కార్యదర్శులు దొంతి రెడ్డి విజయలక్ష్మి, పి గిరిజ, కారసాల స్వాతి, కొండపల్లి యశోద మాట్లాడారు. ఆత్మహత్య చేసుకున్న మౌనిక మృతదేహానికి పై అధికారులకు కూడా తెలియ నీయకుండా దహనం చేయడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. వాస్తవాలను పోలీసులు వెలికి తీయాలని డిమాండ్ చేశారు. మౌనిక హత్యలేక ఆత్మహత్య అన్న అంశాలపై పోలీసులు విచారణ చేపట్టి అసలు దోషులను శిక్షించాలని ఐద్వాగా డిమాండ్ చేస్తున్నామని వారు తెలిపారు.

పదో రోజుకు ఎసిసి కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి-తాడేపల్లి

ఏసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు తమకు రావలసిన బకాయిల కోసం చేస్తున్న రిలే దీక్షలు శుక్రవారం నాటికి 10 రోజుకు చేరుకున్నాయి. దీక్షలో ఏనుగుల రమాదేవి, ఈ సారమ్మ, ఎస్ కే ఇమాంబి, మల్లె శివకుమారి, వేముల లక్ష్మి దీక్షలనుతుపాకుల దుర్గ భవాని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు వేముల దుర్గారావు, పోరాట కమిటీ కన్వీనర్ కూరపాటి స్టీవెన్ మాట్లాడుతూ కోర్టు తీర్పుల ప్రకారం ప్రభుత్వం అన్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి అంకయ్య, ఎం ఆశీర్వాదం, కే ఆదినారాయణ, నాగేశ్వరరావు, సూర్య ప్రకాష్, జి కమలాకర్, కె హగ్గయ్య, ఎస్కే కాసిం, ఎస్ కే భాష, ఎండి రహీం తుల్లా, ఎస్కే ఇమాంబి, డి నాగమల్లేశ్వరి, రమణ, బుజ్జి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మినీ ఆర్టీసీ బస్సులు నడపండి

ఎమ్మెల్యే గళ్లా మాధవి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు ఆర్‌టిసి బస్టాండ్ నుండి మిర్చి యార్డు నుండి వయా సంపత్ నగర్, ఎత్తు రోడ్డు మీదుగా చుట్టుగుంట వరకు మినీ బస్సులను నడపాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆర్‌టిసి అధికారులను కోరారు. చుట్టుగుంట నుండి బస్టాండ్ వరకు (వయా పలక లూరు రోడ్డు) వరకు మరో బస్సు నడపాలన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో ఆమె ఆర్‌టిసి అధికారులతో సమావేశం అయ్యారు. గుంటూరు జనాభా విస్తరిస్తున్న నేపథ్యంలో బస్సుల అవసరం ఎంతో ఉందన్నారు. అందు వల్ల బస్టాండ్ నుంచి వివిధ ప్రాంతాలకు బస్సులను నడపాలని కోరారు.

ఆక్వా రంగంలో వచ్చే వ్యాధులకు కొత్త ఆవిష్కరణలు చేపట్టాలి

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆక్వా రంగంలో వచ్చే వ్యాధులను గుర్తించే విధంగా కొత్త ఆవిష్కరణలు చేయాలని ఇన్చార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి. సింహాచలం పేర్కొన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యా లయంలోని సైన్స్ కళాశాలలో ఉన్న ఈ అండ్ ఐటి విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం ఎంబెడెడ్ సిస్టమ్స్ అండ్ ఇన్స్ట్రుమెంటేషన్ లో వాటి పాత్ర అనే అంశంపై జాతీయ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో రిజిస్ట్రార్ మాట్లాడుతూ ఇన్స్ట్రుమెంటేషన్ టెక్నాలజీని వ్యవసాయ, ఆక్వా రంగంలో కూడా విస్తరింప చేయాలని సూచించారు. ముఖ్య వక్తగా పాల్గొన్న అమరావతిలోని విట్ ప్రొఫెసర్ అమిత్ చవాన్ మాట్లాడుతూ ఎంబెడెడ్ సిస్టమ్స్ అన్ని రంగాల్లో ఇతర విభాగాలైన ఐఓటి, కృత్రిమ మేధస్సు, హెచ్‌ఎమ్‌ఐ లతో కలిపి వినియోగించవచ్చునని పేర్కొన్నారు. ఇది భవిష్యత్తులో స్మార్ట్ గాడ్జెట్స్ తయారు చేసేందుకు వీలుగా ఉంటుందని వివరించారు. సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కె .వీరయ్య మాట్లాడుతూ ప్రతి రంగంలోనూ ఇన్స్ట్రుమెంటేషన్ అవసరం ఉందని, ముఖ్యంగా వైద్య రంగంలో వీటి అవసరత ఎక్కువగా ఉంటుందన్నారు. ఇన్చార్జి ఓఎస్డి ఆచార్య ఆర్ వి ఎస్ ఎస్ ఎన్ రవికుమార్ మాట్లాడుతూ ఇన్స్ట్రుమెంట్ అవసరం అన్ని రంగాల్లో ఉన్నదన్నారు. అందువల్ల ఈ కోర్సుకి అధిక ప్రాముఖ్యత లభిస్తుందని పేర్కొన్నారు. ఫీజిటెక్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ రమణ తేజ వెనిగళ్ళ మాట్లాడుతూ పరిశ్రమల్లో ఉపయోగించే ఫ్లోమీటర్స్ ఇన్స్ట్రుమెంట్ తో తయారు చేయడానికి ఎంబెడెడ్ సిస్టం ఉపయోగపడుతుందన్నారు. విశిష్ట ఇన్నోవేటర్స్ మేనేజింగ్ డైరెక్టర్ సాధు సాయి సందీప్ మాట్లాడుతూ మైక్రో కంట్రోలర్ ప్రోగ్రామింగ్ చేసే విధానం దాని అమలుపరచే విధానం వివరిస్తూ చెడు వాసనను గుర్తించే ఇన్స్ట్రుమెంట్ గురించి వివరించారు. ఈ సదస్సుకు విభాగాధిపతి ఆచార్య సంధ్యకోల్ అధ్యక్షత వహించారు. అధ్యాపకులు డాక్టర్ షర్మిల, కళ్యాణి, రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

అనధికార నిర్మాణాలపై కఠిన చర్యలు

ప్రజాశక్తి-గుంటూరు

అనధికార నిర్మాణాలు తొలగిస్తున్న జెసిబి

గుంటూరు నగరంలో నగరపాలక సంస్థ నుండి అనుమతులు తీసుకోకుండా నిర్మించే నిర్మాణాలను తొలగిస్తామని నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. కమిషనర్ ఆదేశాల మేరకు శుక్రవారం ఇన్నర్ రింగ్‌రోడ్, వాసవి నగర్ మెయిన్ రోడ్‌లో అనధికార కట్టడాలను పట్టణ ప్రణాళిక అధికారులు తొలగించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని ఇన్నర్ రింగ్ రోడ్‌లో, వాసవి నగర్ మెయిన్ రోడ్లో జిఎంసి నుండి అనుమతులు తీసుకోకుండా నిర్మాణం చేసిన అనధికార కట్టడాలను పట్టణ ప్రణాళిక అధికారులు జెసిబిలతో, పోలీస్ సహకారంతో పూర్తిగా తొలగించారన్నారు. నగరంలో అనధికార కట్టడాలపై ఇప్పటికే పలు ఫిర్యాదులు అందుతున్నాయని, పట్టణ ప్రణాళిక అధికారులు వార్డు సచివాలయాల వారీగా వివరాలు తీసుకొని, వాటిని తొలగించడానికి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేస్తున్నారన్నారు. భవన నిర్మాణదారులు కూడా ప్రభుత్వ నిర్దేశిత చెక్‌లిస్టు మేరకు భవన నిర్మాణాల కోసం దరఖాస్తు చేస్తే వేగంగా అనుమతులు మంజూరు చేస్తామని, తగిన అనుమతులు తీసుకొని నిర్మాణం చేసుకొని నగరపాలక సంస్థకు సహకరించాలని తెలిపారు.

సిసి రోడ్లను పరిశీలిస్తున్న కమిషనర్

అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో పూర్తి చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. పనులు జరిగే సమయంలో దశల వారీగా క్వాలిటి కంట్రోల్ సిబ్బంది, ఎమినిటి కార్యదర్శులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. శుక్రవారం కమిషనర్ నల్లపాడు, విద్యానగర్, రెడ్డిపాలెం, ఎల్.ఆర్ నగర్ ప్రాంతాల్లో పర్యటించి, అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజల స్థానిక సమస్యల పరిష్కారం కోసం చేపట్టే అభివద్ధి పనుల్లో కాంట్రాక్టర్లు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, పనులు జరిగే సమయంలో దశల వారీగా క్వాలిటి కంట్రోల్ సిబ్బంది రికార్డ్ చేయాలన్నారు. ఎమినిటి కార్యదర్శులు క్షేత్ర స్థాయిలో పనులను ప్రతి రోజు పరిశీలించాలని, నాణ్యతా లోపం గుర్తిస్తే తక్షణం ఉన్నతాధికారుల దష్టికి తీసుకురావలన్నారు. నల్లపాడు రైల్వేస్టేషన్ రోడ్ కల్వర్ట్ పనులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే అభివద్ధి పనులకు సిద్దం చేసే అంచనాలను ఇంజినీరింగ్ అధికారులు పరిశీలించాలన్నారు. పర్యటనలో ఈఈ కోటేశ్వరరావు, డిఈఈ మధుసూదన్, ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

జిఎంసి టౌన్‌ప్లానింగ్ విభాగంలో ఓపెన్ ఫోరం

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో పట్టణ ప్రణాళిక అంశాలపై అర్జీలు, ఫిర్యాదులు, సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ప్రతి శుక్రవారం జిఎంసి ప్రధాన కార్యాలయంలోని సిటి ప్లానర్ చాంబర్‌లో ఓపెన్ ఫోరం నిర్వహిస్తున్నామని, నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. కమిషనర్ ఆదేశాల మేరకు ఓపెన్ ఫోరం నిర్వహించిన సిటిప్లానర్ రాంబాబు మాట్లాడుతూ పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించిన సమస్యలపై ఫోరంలో అర్జీలు, ఫిర్యాదులు అందించవచ్చు న్నారు. ఫోరంలో పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధిం చిన అధికారులు పాల్గొంటారన్నారు. కనుక నగర ప్రజలు, లైసెన్స్డ్ ఇంజినీర్లు, తమ సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేసిన ఫోరంను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో డిసిపి సూరజ్ కుమార్, ఏసిపిలు రెహ్మాన్, వెంకటేశ్వర్లు, టిపిఎస్ సత్యనారాయణ, టిపిబిఓలు పాల్గొన్నారు.

ఫోరంలో ప్రజలతో మాట్లాడుతున్న సిటీ ప్లానర్ రాంబాబు

విద్యుత్తు శాఖకు బకాయిల గుదిబండ

- ప్రభుత్వ శాఖల నుంచి ఏళ్ల తరబడి పెండింగు
- వసూళ్లకు శ్రద్ధ చూపని అధికారులు
- సామాన్యులపై మాత్రం బాదుడు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

గృహ, వ్యాపార సముదాయాల విద్యుత్తు బిల్లు కట్టాల్సిన సమయం దాటి.. ఒక్క రోజు గడిచినా ముక్కుపిండి మరీ ఆ శాఖాధికారులు వసూలు చేస్తారు. వరుసగా రెండు నెలలు కట్టకపోతే నానా హడావిడి చేసి.. ఫీజ్ కట్ చేస్తారు. తిరిగి కనెక్షన్ ఇవ్వాలంటే నానా తిప్పలు పడాల్సిందే. ఇవేవీ ప్రభుత్వ శాఖలకు వర్తించవు. ఏళ్ల తరబడి పెద్ద మొత్తం బకాయిలు ఉన్నప్పటికీ.. చూసీచూడనట్లు వదిలేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. నియోజకవర్గ స్థాయిలో ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాల విద్యుత్ బిల్లుల బకాయిలు రూ.18.51 కోట్ల పైమాటే. జిల్లా, రాష్ట్ర స్థాయిలో బకాయిలను వసూలు చేయగలిగితే.. సామాన్య వినియోగదారుల నుంచి ట్రూఅప్, ఇతర ఛార్జీల పేరిట అదనపు వడ్డింపు ఉండదని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ పరిధిలోని ఒక్క చిలకలూరిపేట సబ్ ఎలక్ట్రిసిటీ రెవెన్యూ కార్యాలయానికే పెద్ద ఎత్తున బకాయిలు ప్రభుత్వ కార్యాలయాల నుంచి రావాల్సి ఉంది. సెప్టెంబర్ 31వ తేదీ వరకు చూసుకుంటే.. వ్యవసాయ శాఖ బకాయి రూ.3,89,217.56 పైసలు, పశువైద్య శాఖ రూ.3,00,425.16 పైసలు, ఏపీ ఫైబర్ నెట్ రూ.12,52,955.02 పైసలు చొప్పున చెల్లించాల్సి ఉంది. బీసీ వెల్ఫేర్ సంస్థలు రూ.3,84,685, విద్యా శాఖ రూ.54,73,164, ట్రెజరీ(ఫైనాన్స్) కార్యాలయ బకాయి రూ.62,830, అగ్ని మాపక కార్యాలయం రూ.42,170, పోలీసు (హెూంశాఖ) రూ.11,13,613గా ఉంది. మార్కెట్ యార్డ్ బకాయి రూ.70,850, వైద్య రూ.27,29,355, మున్సిపాలిటీ రూ.2,40,47,632, పంచాయతీరాజ్ రూ.13,96,91,363, తహసీల్దారు కార్యాలయం రూ.72,00,048, ఆర్టీవో కార్యాలయం రూ.1,00,645 బకాయి ఉంది. సోషల్ వెల్ఫేర్ శాఖ రూ.8,22,319, మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ రూ.4,77,594, ఎన్విరాన్మెంట్ ఫారెస్ట్ సర్వీస్ రూ.1,36,799 బకాయి ఉంది. ఇంత పెద్ద మొత్తంలో బకాయిలున్నా.. విద్యుత్తు శాఖ వసూళ్లకు శ్రద్ధ చూపడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - అచ్చంపేట

కొత్తగా 33 కేవీ లైన్ ఏర్పాటులో భాగంగా అచ్చంపేట మండలంలోని అచ్చంపేట, తాళ్లచెరువు, చల్లగరిక, మాదిపాడు సబ్ స్టేషన్ పరిధిలోని పలు గ్రామాలకు శని, ఆదివారాల్లో కొంత సమయం విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆ శాఖాధికారులు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

గాదెవారిపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో...

కారంపూడి : కారంపూడి, గాదెవారిపల్లి సబ్ స్టేషన్ పరిధిలో నిర్వహణ పనుల నేపథ్యంలో శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పలు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఆ శాఖ ఏఈ గొల్లపల్లి వీరాంజనేయులు తెలిపారు.

ప్రజల ఆరోగ్యానికి భరోసా : ఎమ్మెల్యే

ప్రజాశక్తి- వెల్దుర్తి

ప్రతి ఒక్కరి ఆరోగ్యానికి భరోసా ఇచ్చేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. మాచర్ల నియోజకవర్గంలో అనారోగ్యానికి గురై, వివిధ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకుని, ఆర్థిక సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న 14 మంది లబ్ధిదారులకు రూ.19,46,096 మంజూరయ్యాయి. ఈ మేరకు చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా జూలకంటి మాట్లాడుతూ.. అనారోగ్యానికి గురైన వారు ఆర్థిక లేమితో ఇబ్బంది పడకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి సహాయం అందించినట్లు చెప్పారు.

సీనియర్ పాత్రికేయునికి పితృవియోగం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు షేక్ అల్లాభక్షు తండ్రి అబ్దుల్ కలాం (86) శుక్రవారం మృతి చెందారు. ఆ కుటుంబాన్ని శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పరామర్శించారు. సీపీఎం పట్టణ కన్వీనర్ పెరుబోయిన వెంకటేశ్వర్లు, జనసేన పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తోట రాజా రమేష్, తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి షేక్ కరిముల్లా, అజారుద్దీన్ తదితరులు ఆ కుటుంబాన్ని ఓదార్చారు.

సెయింట్ ఆన్స్ బెంచీలు వితరణ

ప్రజాశక్తి- పెదకూరపాడు

నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులో సెయింట్ ఆన్స్ పాఠశాల, సామాజిక ఆరోగ్య కేంద్రం, జెండా చెట్టు బజారు, ముస్లిం తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద 5 బెంచీలను మాజీ సర్పంచ్ ఆర్తిమళ్ల నళిని పేరుతో శుక్రవారం ఏర్పాటు చేశారు. ఆమె భర్త, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రమేష్ సమకూర్చారు.

ప్రజల ఆస్తుల రక్షణకు ప్రాధాన్యం

- రెవెన్యూ సదస్సులతో భూసమస్యలకు పరిష్కారం
- ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి-ముప్పాళ్ల

కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంతో ప్రగతి పాలన అందిస్తోందని సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. మండలంలోని ముప్పాళ్ల గ్రామంలో శుక్రవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇటు రాష్ట్రం ఎంచుకున్న లక్ష్యాలకు కేంద్ర సహకారం తోడై ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి బాటలో పయనిస్తోందని తెలిపారు. గ్రామ సభల ద్వారా రెవెన్యూ సమస్యలతో పాటు ప్రజా సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. గత వైసీపీ పాలనలో మన భూములకు భద్రత లేకుండా పోయిందని, ఫొటోలు వేసుకుని మరీ కబ్జాలు చేశారని ఆరోపించారు. ఈ రెవెన్యూ సదస్సుల ద్వారా బాధితులకు అండగా నిలుస్తున్నామన్నారు. ప్రజలు, ప్రభుత్వ ఆస్తుల రక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ భవానీ శంకర్, ఎంపీడీవో విలియమ్స్, డీటీ లక్ష్మీప్రసాద్, నాయకులు దరువూరి నాగేశ్వరరావు, గోగినేని కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గొరిజవోలు గ్రామంలో రెవెన్యూ సదస్సు

నాదెండ్ల : గొరిజవోలు గ్రామంలో 150 మంది పేదలు సాగు చేసుకుంటున్న 140 ఎకరాల భూమికి డీకే పట్టాలు ఇవ్వాలని రెవెన్యూ సదస్సులో కౌలురైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వై.రాధాకృష్ణ, గొర్రపాటి ప్రకాశం, ప్రభాకర్, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ముప్పాళ్ల : రైతుల సమస్యలు వింటున్న ఎమ్మెల్యే కన్నా



నాదెండ్ల : వినతులు స్వీకరిస్తున్న అధికారులు

రైతుల నుంచి విజ్ఞప్తుల స్వీకరణ

దాచేపల్లి : మండలంలోని పొందుగుల గ్రామంలో శుక్రవారం రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఈ సందర్భంగా భూ సమస్యలపై ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. తహసీల్దారు కుటుంబరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజలకు ఉన్న రెవెన్యూ సమస్యలను పరిష్కరించడానికే గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ శ్రీనివాసరావు, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఈవో నెమలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'ఐదేళ్లలో రైతులకు ఏం చేశారు?'

ప్రజాశక్తి- మాచర్ల రూరల్

గత ఐదేళ్లలో రైతాంగాన్ని పూర్తిగా విస్మరించిన వైసీపీకి, ఆ పార్టీ నాయకులకు రైతుల కోసం మాట్లాడే అర్హత లేదని జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి పులి హరి అన్నారు. శుక్రవారం పట్టణంలోని జనసేన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలు జరిగి ఆరు నెలల కాలంలోనే కూటమి ప్రభుత్వం ప్రజల మన్ననలు పొందుతూ, మంచి పరిపాలన కొనసాగిస్తోందన్నారు. వైసీపీ నాయకులు తమ ఉనికిని కాపాడుకునే ప్రయత్నంలోనే రోడ్డెక్కుతున్నారని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ జీవనాడి అయిన పోలవరాన్ని నాశనం చేశారని చెప్పారు. వైసీపీ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా కౌలు రైతులు 3 వేల మంది ఆత్మహత్య చేసుకున్నారని.. జనసేన పార్టీ అధ్యక్షులు, ప్రస్తుత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సొంత డబ్బుతో ఆ కుటుంబాలను ఆదుకున్నారని గుర్తు చేశారు. ఒక్క మాచర్ల నియోజకవర్గంలోనే 40 కుటుంబాలను ఆదుకున్న మాట వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. సమావేశంలో మండల అధ్యక్షులు గుండెబోయిన సాంబశివరావు, గంధం మల్లయ్య, కేసనపల్లి కృష్ణబాబు, కొమర లాల, కొప్పుల వెంకటరమణ, వినోద్, ఆకుల జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

అందరి భాగస్వామ్యంతోనే స్వచ్ఛ నరసరావుపేట

ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

స్వచ్ఛ నరసరావుపేటలో అందరూ భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని 32 వ వార్డు పరిధి బరంపేటలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ.. స్వయంగా కాలువలలో నుంచి మురుగును తీసి, రోడ్లను శుభ్రం చేసి, పనికిరాని మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన పరిసరాలను మనమే శుభ్రం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఆర్ఐ రామకోటయ్య, మాజీ కౌన్సిలర్ చంద్రశేఖర్, టీడీపీ సీనియర్ నాయకులు గుత్తా అంకమ్మ చౌదరి, క్రాంతి, గఫార్, రవీంద్ర

ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

ప్రజాశక్తి - విజయపురిసౌత్

నాగార్జునసాగర్ విజయపురిసౌత్‌ను గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేసేందుకు సీఎం చంద్రబాబు నిర్ణయించడంతో శుక్రవారం విజయపురిసౌత్ ఫిల్టర్ హౌస్ వద్ద టీడిపి సీనియర్ నేత, మాల మహానాడు సీనియర్ నాయకులు కట్ట రాయప్ప ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు. సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. స్థానిక ప్రజల ఎన్నో దశాబ్దాల కలయిన విజయపురిసౌత్‌ను గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేసేందుకు తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రితోపాటు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి, ఎంపీ శ్రీకష్ణదేవరాయలు, ఇన్ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్‌లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

నీటిశుద్ధి ప్లాంట్ ఏర్పాటు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలం యల్లమంద గ్రామంలో పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణ దేవాయరాయలు సూచనల మేరకు నీటి శుద్ధి ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు, రాష్ట్ర డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు కడియాల వెంకటేశ్వరావు దీనిని శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఆంజనేయులు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్విజ్ పోటీలకు విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలంలోని ఉప్పలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న ఉప్పలపాడు గ్రామానికి చెందిన టి.వెంకట కళ్యాణ్ రాష్ట్ర స్థాయి కౌశల్ క్విజ్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు. భారతీయ విజ్ఞాన మండలి ఈ నెల 6న ఆన్‌లైన్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి కౌశల్ క్విజ్ పోటీలలో ప్రతిభ చాటిన కళ్యాణ్.. ద్వితీయ స్థానం సాధించాడన్నారు. ఈ నెల 29, 30వ తేదీలలో విజయవాడలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించాడని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థిని ఉపాధ్యాయులు జి.సుధాకర్ రెడ్డి, బి.జోనాతన్, రాజ్యలక్ష్మి, ఉషారాణి, ఎం.కృష్ణ, నాగప్రసాద్, దిలీప్ అభినందించారు.

ఫారెస్ట్రీ కోర్సుతో ఉజ్వల భవిష్యత్తు

ప్రజాశక్తి - ఏఎన్‌యూ

ఎమ్మెస్సీ ఫారెస్ట్రీ కోర్సు చేసిన వారికి ఉజ్వల భవిష్యత్తు, మెండుగా ఉపాధి అవకాశాలు ఉంటాయని విశ్వవిద్యాలయ ఇన్చార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం తెలిపారు. శుక్రవారం ఫారెస్ట్రీ విభాగాల ఆధ్వర్యంలో హెర్బల్ గార్డెన్‌లో షెడ్ నెట్, పాలీహౌస్‌లను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాటిని ప్రారంభించిన అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్లో ఫారెస్ట్రీ నడుపుతున్న ఏకైక విశ్వవిద్యాలయం ఆచార్య నాగార్జున అని తెలిపారు. విద్యార్థులు కేవలం ప్రభుత్వ ఉద్యోగాల కోసమే కాకుండా స్వయంగా స్టార్టప్ లు ఏర్పాటు చేసి అనేక మందికి ఉపాధి కల్పించాలని సూచించారు. ఐఎఫ్ఎస్ అధికారి రామకష్ణ మాట్లాడుతూ పెరిగిపోతున్న కాలుష్యం వల్ల భూ ఉష్ణం పెరిగి వాతావరణం మార్పులు సంభవిస్తున్నాయని తెలిపారు. ఫారెస్ట్రీ విద్యార్థులు నూతన ఆలోచనలతో, వినూత్నమైన ప్రాజెక్టులు, స్టార్టప్ లను ప్రారంభించాలని సూచించారు. అనంతరం ఏపీ బయోడైవర్సిటీ బోర్డు జీవవైవిధ్య పరిరక్షణలో యువత పాత్ర అనే అంశంపై నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు బహుమతులను అందజేశారు.

బాల్యవివాహాలను అరికట్టాలి

ప్రజాశక్తి - తాడికొండ

బాలలకు కనీస అవసరాలు అందేలా చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ఎంపీడీవో సమతా వాణి అన్నారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో శుక్రవారం కిశోరీ వికాసం మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు జరగకుండా చూడవలసిన బాధ్యత ప్రతి సచివాలయం సిబ్బందిపైనా ఉందన్నారు. లింగ వివక్ష, సంపూర్ణ ఆహారం-ఆరోగ్యం, నాణ్యమైన విద్య, వ్యక్తిగత రుతుస్రావ పరిశుభ్రత, లైంగిక వేధింపుల నుంచి రక్షణ, బాల్య వివాహాలను అరికట్టడం, మానవ అక్రమ రవాణా, ఆత్మ రక్షణ, నైపుణ్యం, ఉపాధి తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీడీపీఓ ప్రసూన, ఎంఈఓ టి.ఇందిర పాల్గొన్నారు.

ముగిసిన కిశోరి వికాసం శిక్షణ

ప్రజాశక్తి-తెనాలిరూరల్ : తెనాలి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో కిశోరి వికాసం సాధికారిత కార్యక్రమాన్ని స్థానిక రామకృష్ణ కవి కళాక్షేత్రంలో శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో తెనాలి ఎంపిడిఓ అత్తోట దీప్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెనాలి మున్సిపాలిటి, రూరల్ మండల స్థాయి శిక్షకుల శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో తెనాలి సిడిపిఓ డాక్టర్ యం సునీత రిసోర్స్ పర్సన్స్ విజయ్ కుమార్, సూపర్వైజర్లు కె సౌజన్య, కె హిమబిందు, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

స్టడీ టూర్‌తో పరిజ్ఞానం, పరిశ్రమ నైపుణ్యం

ప్రజాశక్తి - ఎఎన్‌యు

స్టడీ టూర్‌లో పాల్గొన్న విద్యార్థులు

స్టడీ టూర్‌లో మెళకువలను పెంపొందించుకోవచ్చునని జువాలజీ, ఆక్వా కల్చర్ విభాగాధిపతి ఆచార్య వి.వెంకటరత్నమ్మ అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని జువాలజీ విద్యార్థులు స్టడీ టూర్‌ను పూర్తి చేసుకున్నారు. విద్యార్థులు అత్యాధునిక ఆక్వా కల్చర్ పద్ధతులను పరిశోధించడానికి ఇటువంటి స్టడీ టూర్ ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఆచార్య సుమంత్ కుమార్, అధ్యాపకులు ప్రొఫెసర్ పీవీ కృష్ణ, ఎం.జగదీష్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రాక్టికల్ అనుభవాన్ని పెంపొందించేందుకు.. దీని ద్వారా విద్య పరిజ్ఞానాన్ని, పరిశ్రమ నైపుణ్యంతో అనుసంధానం చేయడానికి ఉపయోగపడుతుందని చెప్పారు. చీరాల మండలంలోని వాడరేవులో ఉన్న దత్తాత్రేయ రొయ్యల హేచరిని విద్యార్థులు సందర్శించి రొయ్యల పెంపకానికి సరైన నీటి నాణ్యత నిర్ధారించే అధునాతనవాటర్ వడపోత ప్రక్రియను పరిశీలించారు. పెద్దగంజాంలోని మున్నంగి ఆక్వా ఫామ్స్‌లో రొయ్యల పెంపకం, చెరువు తయారీ నుంచి కోత వరకు నీటి నిర్వహణ, వ్యాధుల నివారణ, సమర్థవంతమైన దాణా వినియోగంతో చేపల ఉత్పత్తి ఏ విధంగా జరుగుతుంది? తదితర అంశాలపై అవగాహనను పెంచుకున్నారు. పిట్టు వారి పాలెంలోని రాయల్ మెరైన్ ఫీడ్ మిల్లులో సాంకేతిక నిపుణుల ద్వారా చేపల్లో ముడి పదార్థాల సోర్సింగ్, పోషక సమతుల్య, ఆక్వా ఫీడ్ ఉత్పత్తిలోని పలు దశలను వివరించారు.

ఫెర్టిలైజర్స్ షాపులపై విజిలెన్సు దాడులు

రూ.9.60లక్షల ఎరువులు స్వాధీనం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఉమ్మడి జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఎరువుల దుకాణాల్లో విజిలెన్సు అధికారులు శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. జిల్లా విజిలెన్సు ఎన్‌ఫోర్సుమెంట్ అధికారి సూర్య శ్రావణ్‌కుమార్ పర్యవేక్షణలో దాడులు చేశారు. ప్రత్తిపాడు గ్రామము లోని శ్రీ మంజునాధ ట్రేడర్స్ , పయనీర్ ఆగ్రోస్‌లో తనిఖీ చేశారు. రికార్డులు సరిగా లేనందు వల్ల 22.86 మెట్రిక్ టన్నుల ఎరువులు స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేశారు. బాపట్ల జిల్లా చీరాల లోని శ్రీ అన్నపూర్ణ ఫెర్టిలైసెర్స్, సుభాష్ జనరల్ స్టోర్ ,సుబ్రమణ్యేశ్వర ఫెర్టిలైసర్ నుండి 52.65 టన్నులు ఎరువులు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ.9.60 లక్షలుగా సూర్య శ్రావణ్‌కుమార్ తెలిపారు. విజిలెన్సు విభాగం వ్యవసాయ అధికారి ఆదినారాయణ, విజిలెన్సు ఇన్‌స్పెక్టర్లు చంద్ర శేఖర్, శివాజి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

వైల్డ్ లైఫ్ ఫోటోగ్రఫీ పై కార్యశాల

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని వక్ష, సూక్ష్మజీవ శాస్త్రాల విభాగం, ఫారెస్ట్రీ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం వైల్డ్ లైఫ్ ఫోటోగ్రఫీ పై కార్యశాలను నిర్వహించారు. ప్రముఖ వైల్డ్ లైఫ్ ఫోటోగ్రాఫర్ డాక్టర్ వెంకటరమణ నరేంద్ర, యూనివర్సిటీ ఫోటోగ్రాఫర్ గుత్తా సునీల్ కుమార్ ఫోటోగ్రఫీలో వివిధ అంశాలపై విద్యార్థులకు మెలకువలు తెలియజేశారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ సఫారీలను సందర్శించి జీవవైవిద్యమును ఆయన తన కెమెరాలో బంధించినట్లు పేర్కొన్నారు. వైల్డ్ లైఫ్ ఫోటోగ్రఫీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను కూడా వారు వివరించారు. గోల్డెన్ టైమింగ్స్ ఫోటోగ్రఫీ గురించి విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో వక్ష, సూక్ష్మజీవ శాస్త్రాల విభాగాధిపతి ఆచార్య కే మల్లికార్జున, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆచార్య దివ్య తేజో మూర్తి, అధ్యాపకులు డాక్టర్ విజయ్, డాక్టర్ బాబు, డాక్టర్ కే నాగరాజు, డాక్టర్ మిథున్, డాక్టర్ బాలరాజు పాల్గొన్నారు.

సుస్థిరాభివృద్ధిపై కొనసాగిన శిక్షణ

ప్రజాశక్తి - కొల్లిపర : సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు, స్థానికీకరణ అంశాలపై కొల్లిపర మండల పరిషత్ కార్యాల యంలో ఎంపీపీ భీమవరపు పద్మావతి అధ్యక్షతన అధికారులకు, సర్పంచ్‌లకు , పంచాయతీ కార్యదర్శులకు, గ్రామ సచివాలయ సిబ్బందికి ఎంపీడీవో విజయలక్ష్మి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ భార్గవ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు రాధిక, వెంకటలక్ష్మి, మున్నంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి లక్ష్మి పాల్గొన్నారు.

విద్యుత్ చౌర్యంపై విస్తృత తనిఖీలు

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతి పరిధిలోని పలు గ్రామాల్లో విద్యుత్ శాఖ విజిలెన్స్ విభాగం అధికారులు శుక్రవారం తనిఖీలు జరిపారు.12 గ్రామాలలో తనిఖీలు నిర్వహించినట్లు విద్యుత్ ఎస్ఈ పి.సుబ్రహ్మణ్యం చెప్పారు. అధికారులు 35 బృందాలుగా ఏర్పడి 2,822 విద్యుత్ సర్వీసులను తనిఖీలు చేశారని తెలిపారు. వాటిలో 236 సర్వీసులు అధిక లోడుగా గుర్తించి రూ.9,50,000లు జరిమానా విధించారు, రెండు.సర్వీసులను విద్యుత్ చౌర్యంగా గుర్తించి రూ 55,000, సర్వీసు ఒకదానికి తీసుకొని ఇంకో సర్వీసుకు విద్యుత్ వినియోగిస్తున్నందుకు అయిదుగురు వినియోగదారులకు రూ.10 వేలు అపరాధ రుసుం విధించారు. తనిఖీలలో విజిలెన్స్ ఈఈలు సి.హెచ్ వెంకటేశ్వరరావు, జె.సంజీవరావు తదితరులు పాల్గొన్నారు. ఎవరైనా విద్యుత్ చౌర్యానికి పాల్పడితే 94408 12361, 94408 12263 నంబర్లకు సమాచారం అందించాలని టెక్నికల్ ఈఈ జె.హరిబాబు కోరారు.

రేపు గుంటూరులో వర్గీకరణ వ్యతిరేక సభ

ప్రజాశక్తి-గుంటూరు



పోస్టర్ ఆవిష్కరిస్తున్న వివిధ సంఘాల నాయకులు

స్థానిక నల్లపాడు సీతారామ టౌన్‌షిప్ ఎదురు బహిరంగ ప్రదేశంలో వర్గీకరణ వ్యతిరేక సభ నిర్వహిస్తున్నట్లు లోక్‌తంత్రిక్ జనతాదళ్, రాజకీయ ప్రత్యామ్నాయ భారతీయ పార్టీల మూడవ కూటమి రాష్ట్ర అధ్యక్షులు ఇంజినీర్ బూరగ రత్నం తెలిపారు. శుక్రవారం లాడ్జి సెంటర్‌లోని అంబేద్కర్ కూడలిలో సభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రత్నం మాట్లాడుతూ.. ఏడు దశాబ్దాలుగా స్వతంత్ర భారతదేశంలో అగ్రవర్ణ రాజకీయ కుట్రలకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రజలు నిరంతరం దగా పడుతూనే ఉన్నారన్నారు. వర్గీకరణ నిజంగా చేయదలిస్తే 50శాతం ఉన్న మనువాద ఓసి కులాలను, ఎమ్మెల్యే, ఎంపీలను వర్గీకరించాలన్నారు. వర్గీకరణ పేరుతో 97శాతంగా ఉన్న బడుగు, బలహీన వర్గాల ప్రజలను మరొకసారి వంచించటమేనని అన్నారు. క్రిమిలేయర్ కూడా ఓసీ ఆర్యులకే వర్తిస్తుందన్నారు. ఈ నేపథ్యంలో వర్గీకరణ వ్యతిరేక సభలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. పోస్టర్ ఆవిష్కరణలో భీమ్‌సేన సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు నల్లపు నీలాంబరం, బహుజన సమితి అధ్యక్షులు మంచాల జోసెఫ్, మాల మహానాడు నాయకులు దొడ్డా రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

మహా గర్జన సభను విజయవంతం చేయాలి

తెనాలిరూరల్ : గుంటూరు సీతారామ టౌన్ షిప్ ఎదురుగా నిర్వహించనున్న మాలల మహా గర్జన సభను జయప్రదం చేయాలని అఖిలభారత మాల సంఘాల జెఎసి వ్యవస్థాపక అధ్యక్షులు అన్నవరపు కిషోర్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ఐతానగర్ మాలల మహాగర్జన జెఎసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మందకృష్ణ మాదిగకు మతిభ్రమించి మాట్లాడుతున్నారని చెప్పారు. జెఏసి రాష్ట్ర కన్వీనర్ బొనిగల ప్రదీప్, దళిత నాయకుడు యండ్రపాటి అశోక్ కుమార్, తెనాలి జెఏసి దళిత నాయకులు బండికల్ల బుల్లయ్య, న్యాయవాది కంచర్ల కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఘనంగా హెూలీ లార్డ్ చర్చి వార్షికోత్సవం

ప్రజాశక్తి-మంగళగిరి

మంగళగిరి పార్క్ రోడ్డులోని హెూలీ లార్డ్ పెంతె కోస్ట్ చర్చి 33 వ వార్షికోత్సవం అరవింద హైస్కూల్ మైదానంలో గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు. సుమారు 33 సంవత్సరాలుగా చర్చి అభివృద్ధి చెందుతూ వస్తున్న తీరును సంఘ పాస్టర్ పి.తిమోతి వివరించారు. గాయకులు కె.లాజర్, సురేష్, జాయ్ నిస్సి ఆలపించిన గీతాలు ఆకట్టుకున్నాయి. జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి, ఏపీ మెడికల్ సర్వీసెస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, పాస్టర్ పి.కొర్నేలీ అన్నా, పాస్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఏవీఎస్ మనీ, జాన్ లూయిస్, పాతూరి అరుణ్ కుమార్, జి.శామ్యూల్ ప్రసాద్, ప్రభు కుమార్, మహేష్, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

మంగళగిరిలో సుందరీకరణ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-మంగళగిరి

భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఈ నెల 17వ తేదీన మంగళ గిరి ఎయిమ్స్ హాస్పిటల్ కు వస్తున్న సందర్భంగా మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ అధికారులు శుక్రవారం ఆ మార్గంలోని రహదారులకు సుందరీకరణ చేసే పనులను చేపట్టారు. ఇందులో భాగంగా రహదార్లు పరిశుభ్రత, ఇతర పనులను చేపట్టారు. కార్పొరేషన్ కమిషనర్ ఎస్.ఆలిం బాషా పర్యవేక్షించారు.

ఆర్టీసీలో ప్రయాణిస్తే చీరలు బహుమానం

ప్రజాశక్తి-మంగళగిరి

ఆర్టీసీ ప్రయాణికులను ఆకర్షించేందుకు మంగళగిరి డిపో ఆర్టీసీ అధికారులు వినూత్న ఆలోచనలను చేపట్టారు. మంగళగిరి డిపో నుంచి గుంటూరు, తెనాలి వైపు ప్రయాణించే ప్రయాణికులకు లక్కీ డ్రా నిర్వహిస్తామని డిపో మేనేజర్ పిచ్చియ్య తెలిపారు. మంగళగిరి బస్టాండ్ ఆవరణలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. డ్రాలో గెలుపొందిన వారికి ఓ షాపింగ్ మాల్ సౌజన్యంతో ఫ్యాన్సీ పట్టు చీరలు అందించనున్నట్లుగా తెలిపారు. అనతరం వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

విద్యుత్ సబ్ స్టేషన్లలో మరమ్మతులు కారణంగా తెనాలిలో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ సబ్ డివిజన్ తెనాలి ఈఈ బోరుగడ్డ అశోక్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ లైన్లకు అడ్డుగా ఉన్న చెట్టు కొమ్మలను తొలిగించే క్రమంలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని పలుచోట్ల విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినితో కళాశాల సెక్రెటరీ, ప్రిన్సిపాల్ తదితరులు

బాక్సింగ్ పోటీలకు టిజెపియస్ విద్యార్థిని ఎంపిక

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక టిజెపియస్ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థిని యన్.ఆదిత్య ఈనెల 16 నుండి 24 వరకు పంజాబ్ రాష్టంలోని గురుకాశీ యూనివర్సిటీలో జరిగే ఆలిండియా మహిళా బాక్సింగ్ పోటీల్లో ఆచార్య నాగార్జునా యూనివర్సిటీ తరపున పాల్గొనబోతున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యస్. అనితాదేవి తెలియచేశారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రెటరీ కె.వి.బ్రహ్మాం మాట్లాడుతూ దేశం గర్వించే విధంగా క్రీడలలో రాణించాలని ఆకాంక్షించారు. కళాశాల యాజ మాన్యం ఇటువంటి క్రీడా కారులను ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు.ఆలిండియా స్థాయికి చేరుకున్న క్రీడాకారిణిని కళాశాల అధ్యక్షులు పోలిశెట్టి శ్యాంసుందర్, పాలకమండలి సభ్యులు నాగ సుందరం, కళాశాల వ్యాయామ అధ్యాపకులు ఆర్. శివాజి అభినందించారు. కార్యక్రమంలో బాక్సింగ్ కోచ్ హనుమంతయ్య, వైస్ ప్రిన్సిపాల్ ఏ. భానుమురళి, మేజర్ పి.కుమార్‌రాజా, డాక్టర్ జె. వి. సుధీర్ కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న అతిథులు

ఫ్లోరినేటెడ్ సమ్మేళనాలతో రసాయనాల అభివృద్ధి

విజ్ఞాన్స్ ఇంటర్నేషనల్ సెమినార్‌లో ప్రొఫెసర్ అనీస్ టిల్లీ

ప్రజాశక్తి-గుంటూరు

పురుగు మందులు, గడ్డి నిర్మూలన ఉత్పత్తుల్లో ఫ్లోరినేటెడ్ సమ్మేళనాలు ఉండటం వలన ఎక్కువ కాలం నిల్వ ఉండే సామర్థ్యాన్ని పొందటంతోపాటు వ్యవసాయ రసాయనాల అభివృద్ధి జరుగుతుందని ఫ్రాన్స్-లయోన్‌లోని క్లాడే బెర్నార్డ్ యూనివర్సిటీ ప్రొఫెసర్ అనీస్ టిల్లీ అన్నారు. విజ్ఞాన్ యూనివర్సిటీలో 'ఎక్స్‌ప్లోరింగ్ కాంటెంపోరరి విస్తాస్ ఇన్ అప్లైయింగ్ (ఆర్గానో) కాటలిసిస్ ఫర్ ఫార్మా ఇండస్ట్రీ: ఫర్ సస్టేయినింగ్ ఫ్యూచర్' అనే అంశంపై మూడురోజుల పాటు నిర్వహించిన ఇంటర్నేషనల్ సెమినార్ శుక్రవారం ముగిసింది.ఈ సందర్భంగా ప్రొఫెసర్ అనీస్ టిల్లీ మాట్లాడుతూ ఫ్లోరినేటెడ్ సమ్మేళనాలు ఔషధ పరిశ్రమ, వ్యవసాయ రసాయనాలు, మెటీరియల్ సైన్స్ వంటి అనేక రంగాలలో ప్రధానమైన పాత్రను పోషిస్తాయన్నారు. ఫ్లోరినేటెడ్ సమ్మేళనాలు ఔషధాల్లో సమర్థవంతమైన జీవక్రియాపరమైన లక్షణాలను అందిస్తాయన్నారు. సాంప్రదాయ పద్ధతులతో పోలిస్తే, క్యాటలైజ్డ్ వ్యూహాలు చాలా తక్కువ వ్యర్థాలను ఉత్పత్తి చేస్తాయని, పర్యావరణానికి మేలు చేసే ప్రాసెసింగ్ టెక్నాలజీలుగా కూడా ప్రసిద్ధి చెందుతాయన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆలైన్ సమ్మేళనాలు తయారికే కాకుండా మరెన్నో రసాయన, బయోటెక్నాలజీ, మెడిసిన్, యాంటీ-వైరల్, యాంటీ-బ్యాక్టీరియల్ సమ్మేళనాల తయారీ రంగాల్లో విస్తతంగా ఉపయోగపడుతుందన్నారు. సహజ ఉత్పత్తుల నిర్మాణంలోనూ ఆలైన్ నిర్మాణాలు కీలకపాత్ర పోషిస్తాయని చెప్పారు. ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ పీ.వెంకటేశు మాట్లాడుతూ ఫార్మాస్యూటికల్ పరిశ్రమలో ఐనిక్ లిక్విడ్స్, డీప్ యుటెటిక్స్ సాల్వెంట్స్ ఉపయోగం ద్వారానే పర్యావరణ అనుకూలత, ఆర్థిక లాభాలు, మెరుగైన ఔషధ నాణ్యత సాధ్యం అవుతున్నాయన్నారు. అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. ఇంటర్నేషనల్ సెమినార్‌లో భాగంగా ప్రదర్శించిన పోస్టర్‌లలో మొదటి బహుమతి రోహిత్ ఫణీంద్ర బండారు, రెండవ బహుమతి అంజిత , మూడవ బహుమతి భవ్యకు అందజేశారు. కార్యక్రమంలో వివిధ దేశాల ప్రతినిధులు, ఐఐటీ మద్రాస్ నుంచి ప్రొఫెసర్ జీ.రమేష్, ఐఐటీ ఖరగ్‌పూర్ ప్రొఫెసర్ ఎం.మధుసూధన్, విజ్ఞాన్స్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ తదితరులు పాల్గొన్నారు.

మలబార్ మైన్ డైమండ్ షో ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు లక్ష్మీపురం మలబార్ డైమండ్స్ షోరూమ్‌లో "మైన్ డైమండ్స్" షో శుక్రవారం డాక్టర్ కడియాల శిల్ప సింధూర ప్రారంభించారు. ఈనెల 17 వరకు ఈ ప్రదర్శన కొనసాగుతుందని షోరూమ్ అధినేత నదీర్ తెలిపారు. డైమండ్ షోలో భాగంగా వజ్రాల విలువలో 25 శాతం వరకు తగ్గింపు ధరలకు విక్రయిస్తున్నట్టు ఆయన తెలిపారు. వివాహాది శుభకార్యక్రమాల కోసం ఈ రాయితీ ఇస్తున్నట్టు తెలిపారు. పెద్ది రమణా రావు, మార్కెటింగ్ మేనేజర్ సిహెచ్. గోపి కిరణ్ పాల్గొన్నారు.

పల్నాడు జిల్లా ప్రభుత్వాస్పత్రిలో రూ.36 కోట్లతో క్రిటికల్ కేర్ వైద్యసేవలు

బ్లడ్‌బ్యాంక్‌ను ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్

ప్రభుత్వ హాస్పిటల్‌లో త్వరలో ఖాళీల భర్తీకి హామీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

బ్లడ్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ, దర్శి టిడిపి ఇంచార్జ్ కడియాల లక్ష్మీల

దేశానికి స్వాతంత్రం వచ్చిన తరువాత రాష్టంలోని అన్ని రంగాలను, వ్యవస్థలను నాశనం చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డేనని రాష్ట్ర విద్యుత్ శాఖ మరియు పల్నాడు జిల్లా ఇంచార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. నరసరావుపేట పట్టణ సమీపంలోని లింగంగుంట్ల జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బ్లడ్ బ్యాంక్‌ను మంత్రి గొట్టిపాటి రవి కుమార్, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు, దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ కడియాల లక్ష్మీ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి గొట్టిపాటి మాట్లాడారు. అత్యవసర, ఆపత్కాల సమయంలో జిల్లా ప్రజలకు ఉపయోగపడేలా రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. త్వరలో రూ .36 కోట్లతో ఏరియా హాస్పిటల్ ఆధునీకరించి క్రిటికల్ కేర్ వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ హాస్పిటల్‌లో ఖాళీగా ఉన్న పోస్టులను త్వరలో భర్తీ చేస్తామని జిల్లా నలుమూలల నుంచి ఆసుపత్రికి 1000 ఓపిలు వస్తున్నాయని, ప్రజల సౌకర్యార్థం మెరుగైన వైద్య సేవలు, సౌకర్యాలను కల్పిస్తామన్నారు. 2021 నుంచి 2024 వరకు వైసిపి విద్యుత్ ఛార్జింగ్ పెంచి ప్రజలపై రూ 20 వేల కోట్ల భారం వేసిందన్నారు. రాష్టంలో ప్రతి ఏడాది 6 శాతం విద్యుత్ వినియోగం పెరుగుతుందని వినియోగానికి తగ్గట్టుగా విద్యుత్ ఉత్పత్తిని చేయలేక పోవడం, ప్రైవేట్ కంపెనీల ఇష్టానుసారం అధిక ధరకు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. విద్యుత్ చార్జీలను పెంచబోమని కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందన్నారు. తాను ధాన్యం కొనుగోలు కేంద్రాలను, రైస్ మిల్లలను కూడా తనిఖీ చేశానని అక్కడి రైతులతో మాట్లాడాలని చెప్పారు. ప్రభుత్వం రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేసి 24 గంటల్లోనే వారి ఖాతాలకు నగదు జమ చేస్తామన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ మాట్లాడుతూ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బ్లడ్ సెంటర్ ను రక్తం అవసరమైన వారు సద్వినియోగం చేసుకోవాలని సంపూర్ణ ఆరోగ్యం కలిగిన ప్రతి ఒక్కరూ తరచూ రక్తదానం చేయాలని కోరారు. రక్త దానం ప్రాణ దానంతో సమానమన్నారు. బ్లడ్ సెంటర్ ఏర్పాటు చేసిన రెడ్ క్రాస్ సంస్థ పల్నాడు జిల్లా చైర్మన్ డాక్టర్ జగన్మోహన్ రెడ్డికి కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, డాక్టర్ ఎల్.సజన, రెడ్ క్రాస్ సభ్యులు పాల్గొన్నారు.

సాహిత్య పోటీల్లో కెఎల్‌పి విద్యార్థులకు బహుమతులు

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక జెకెసి కాలేజి రోడ్డులోని డాక్టర్ కెఎల్‌పి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు గుంటూరు పుస్తక మహోత్సవంలో వివిధ పోటీల్లో గెలు పొందారని కళాశాల సెక్రెటరీ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ తెలియజేశారు. కథ చెబుతాను ఊ కొడతారా పోటీల్లో ఎస్.కె.ఆఫీఫా మొదటి బహుమతి, ఆర్.వినూత్న దర్శిని ద్వితీయ బహుమతి, వెరోనిక జీవన్ తృతీయ బహుమతి, జె.లక్ష్మి హారిక తృతీయ, అభ్యుదయ గీతాల పోటీల్లో ఆర్.వినూత్న దర్శిని మొదటి బహుమతి, టి.ఉత్తేజ్‌రెడ్డి తృతీయ బహుమతి, కె.హిమనాగశ్రీ ప్రత్యేక బహుమతి గెలుచుకున్నారన్నారు. శతక పద్య పఠనం పోటీల్లో ఆర్.వినూత్నదర్శిని మొదటి బహుమతి, ఎస్.కె.జరీనా ద్వితీయ బహుమతి, టి.చరణ్ తృతీయ బహుమతి, బి.లికేష్ ప్రత్యేక బహుమతి గెలుచుకున్నారని చెప్పారు. క్విజ్‌లో ఆఫీఫా, రోహిత, అయాన్ ముజామిల్ మొదటి బహుమతి, టి.ఉత్తేజ్‌రెడ్డి, డి.రేష్మ, బి.శ్రీనిత్య తృతీయ బహుమతి గెలుచుకున్నారన్నారు. ఆర్.వినూత్నదర్శిని, కె.హరిణి, సిహెచ్.రోశయ్య ప్రత్యేక బహుమతి గెలుపొందారన్నారు. ఈ సందర్భంగా ఆయా విద్యార్థులకు సెక్రెటరీ డాక్టర్ కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ జి.రత్తయ్య, ఏఒ వెంకట్రావు, ఉపాధ్యాయులు అభినందించారు.

గెలుపొందిన విద్యార్థులతో సెక్రెటరీ, ప్రిన్సిపాల్ తదితరులు

పాఠశాలలను సందర్శించిన డిఇఒ

ప్రజాశక్తి-గుంటూరు

ఉపాధ్యాయురాలిని అభినందిస్తున్న డిఇఒ

జిల్లా విద్యాశాఖ అధికారి సి.వి.రేణుక శుక్రవారం గుంటూరులోని తిక్కన యస్‌పికెహెచ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగే సమ్మెటివ్ అసెస్‌మెంట్ టర్మ్-1 పరీక్షలను పరిశీలించారు. ఈ సందర్భంగా విభిన్న ప్రతిభా వంతురాలైన పాఠశాల ఉపాధ్యాయురాలు బి.ఉమా మహేశ్వరిని డిఇఒ ప్రత్యేకంగా అభినందించారు. ఈ ఏడాదిలో ఇప్పటి వరకూ కేవలం రెండు రోజులు మాత్రమే సెలువులు వినియోగించుకున్నట్లు తెలుసుకున్న డిఇఒ వృత్తిపట్ల అమెకు ఉన్న నిబద్ధత, అంకిత భావానికి ప్రశంసలు తెలిపారు. అనంతరం మున్సిపల్ కార్పొరేషన్ ప్రాథమికోన్నత పాఠశాల నెంబర్ 51, వినోభానగర్, పాతగుంటూరులో తనిఖీలు చేసి విద్యార్థుల సామర్థ్యాలను, డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనంను పరిశీలించారు. ఈ సందర్భంగా డిఇఒ మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం విషయంలో రాజీ పడొద్దన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులకు బోధన చేస్తూ తీర్చిదిద్దాలని సూచించారు.

24న విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు

ప్రజాశక్తి-గుంటూరు

వినియోగదారుల దినమును పురస్కరించుకొని సంయుక్త కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారం డిసెంబర్ 24న స్థానిక పాతబస్టాండ్ వద్ద గల ప్రభుత్వ బాలుర హైస్కూల్లో 'న్యాయపాలనకు వర్చువల్ విచారణలు-డిజిటల్ సౌలభ్యం' అనే అంశంపై వక్తృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి సి.వి.రేణుక ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు, ఇంగ్లీషు, ఉర్దూ బాషాలలో ఈ పోటీలో ఉంటాయన్నారు. విజేతలకు ప్రథమ బహుమతి రూ.3వేలు, ద్వితీయ బహుమతి రూ.2వేలు, తృతీయ బహుతులుగా రూ.1500లు అందచేయబడుతుందన్నారు. కావున జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలలు వారి విద్యార్థులను ప్రోత్సహించి, పోటీల్లో పాల్గొనేలా చేయాలని కోరారు.

నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగమేళాలు

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక నల్లపాడులోని ఎంబిటిఎస్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజి, తెనాలిలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్స్‌లో శుక్రవారం నిరుద్యోగ యువతకు జాబ్‌మేళాలు నిర్వహించారు. ఈజాబ్ మేళాలో ఏరీస్ ఆగ్రోలిమిటెడ్, అపెక్స్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్, ముత్తూట్ ఫిన్‌కార్ప్, అపోలో ఫార్మసీ, టెక్బియం సాఫ్ట్‌వేర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, వరుణ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఎన్.ఎస్.ఇన్‌స్ట్రుమెంట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ముత్తూట్ మినీ ఫైనాన్స్ కార్ప్, ఆగ్రోటెక్ సొల్యూషన్స్ కంపెనీలు పాల్గొన్నాయి. నల్లపాడులోని జాబ్‌మేళాలో 35 మంది నిరుద్యోగులు హాజరవ్వగా 30 మంది ఎంపిక అయ్యారని, తెనాలిలోని జరిగిన డ్రైవ్‌లో 37మందికిగాను 24 మంది ఎంపికయ్యారనిగుంటూరు జిల్లా నైపుణ్య అభివద్ధి అధికారి శ్రీ కొండా సంజీవరావు తెలియజేశారు.కార్యక్రమంలో అదనపు నైపుణ్యాభివద్ధి అధికారి వి.సిహెచ్. ప్రసన్నకుమార్, జిల్లా ప్లేస్‌మెంట్ అధికారి పి.ఈశ్వర్‌రావు, యంగ్ ప్రొఫెషినల్ మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి